Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 56 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 17 ఆగష్టు 2025









# త్వరలో 'ఆదరణ 3.0'

# పథకం అమలు

గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకల్లో మంత్రి సవిత సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు కొల్లు రవీంద్ర, సవిత, అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు. చిత్రంలో ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, గౌతు శిరీష, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు తదితరులు

అమరావతి: 'సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. త్వరలో 'ఆదరణ 3.0' పథకానికి శ్రీకారం చుడుతున్నాం. ఈ పథకం ద్వారా గీత కార్మికులకు ద్విచక్రవాహనాలు అందజేస్తాం' అని బీసీ, చేనేత జౌళి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి సవిత మాట్లాడుతూ 'తాటి చెట్లు ఎక్కడానికి గీత కార్మికులకు అత్యాధునిక పరికరాలు అందిస్తాం. రంపచోడవరం ఉద్యాన పరిశోధన కేంద్రంలో తాటి ఉత్పత్తులను తయారు చేసి, గీత కార్మికుల ఉపాధి, ఆర్థిక వృద్ధికి చర్యలు తీసుకుంటాం' అని పేర్కొన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ..మారుమూల పల్లెటూరులో పేద కుటుంబంలో జన్మించిన గౌతు లచ్చన్న 95 ఏళ్ల వయసులోనూ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ బీసీ వర్గాలకు సంబంధించిన వారిని ప్రభుత్వం తరఫున గౌరవించిన చరిత్ర తెదేపాకు మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ బొండా ఉమా, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, కేఈ ప్రభాకర్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత బస్స్ టికెట్‌తో సెల్ఫీ పంపండి: లోకేశ్

అమరావతి: రాష్ట్రంలో మహిళా సాధికారత ఎలా ఉందో ప్రపంచానికి చాటుదామని విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి ట్యాగ్ చేయాలని మహిళలను కోరారు. సురక్షితంగా.. గౌరవంతో కూడిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మహిళకు కల్పిస్తోందని వెల్లడించారు. మహిళలకు కల్పిస్తున్న ప్రతి ఉచిత బస్సు టికెట్ ఆశ, స్వేచ్ఛ, గౌరవంతో కూడినదని వ్యాఖ్యానించారు. ఇది స్వాతంత్య్రం, సమానత్వంతో కల్పించిన అవకాశం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలకు సాధికారత కల్పించడం గర్వంగా ఉందని మంత్రి లోకేశ్ అన్నారు.




## ఉలిక్కిపడిన ధర్మవరం..

ఉగ్రసంస్థలతో లింకులపై

నోరు విప్పని నూర్ మహమ్మద్



## బలహీనపడ్డ అల్పపీడనం

విశాఖపట్నం: అల్పపీడనం బలహీనపడడంతో ఆంధ్రాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ఒడిశా-ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య అల్పపీడనం బలహీనపడిందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు - చెప్పారు. ఈ రోజు పార్వతీపురం మన్యం జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్, ఆదివారం విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు- విశాఖ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు.



## మరోమారు పోలవరం కాఫర్ డ్యామ్‌కు దెబ్బ

పోలవరం: గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్‌కు వరదనీరు పోటెత్తింది. దీంతో ఎగువ కాఫర్ డ్యాంలో కొంత భాగం పాడైనట్టు- తెలుస్తోంది. 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతున కాఫర్ డ్యాంకు డ్యామేజ్ వాటిల్లినట్టు- చెబుతున్నారు. ఇప్పటికే 2022 ఆగస్ట్ భారీ వరదలకు ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్ కొంతమేర దెబ్బతింది. దిగువన బట్రస్ డ్యాం నిర్మాణం, ఎగువన ఎత్తు, వెడల్పు పెంచిన చోటే ఇప్పుడు కొంతమేర నిర్మాణం దెబ్బతిన్నట్టు- సమాచారం. అయితే, దీనివల్ల పెద్దగా నష్టం లేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో మరమ్మతులు కూడా పూర్తి చేసినట్టు- అధికారులు వెల్లడించారు. కాపర్ డ్యాం నుంచి సీపేజ్ కొనసాగుతుండడంతో.. ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేస్తూ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు- తెలుస్తోంది.




## రేవంత్ తీరుతో నిర్మాణరంగం కుదేలు

కెసిఆర్ వైభవం కల్పిస్తే..రేవంత్ దెబ్బతీసారు

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ విమర్శలు

## నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి



హైదరాబాద్: నక్సలైట్లే దేశ భక్తులని కొంత మంది అర్బన్ నక్సలైట్లు- చూపే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. నక్సలైట్లు ఏ దేశానికి భక్తులు?.. నక్సలిజాన్ని అంత మొందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం.. నక్సలిజం ఇప్పటి వరకి సాధించినది శూన్యం.. ఛత్తీస్‌గఢ్ లో పేదరిక నిర్మూలన జరిగిందా.. జాతీయ పతాకాన్ని ఎగుర వేసే పరిస్థితి లేదు.. నక్సలైట్లు- తుపాకీ గొట్టం ద్వారా సాధించినది ఏమిటి? అని ప్రశించారు. భద్రతా, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. అయితే, భారతదేశంలో నక్సలిజం నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యింది అని కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ నక్సల్స్ తో చర్చలు జరుపాలని కోరారు.. అపరేషన్ కాగార్ ఆపాలని కోరారు.. రేవంత్ రెడ్డికి నక్సలిజంపై ద్వంద విధానం ఉంది.. రాష్ట్రంలో నక్సలైట్స్ పై నిషేధం విధించారు.. కేంద్రం మాత్రం చర్చలు జరపాలని అంటారు అని ఎద్దేవా చేశారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు వాగు

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల



హైదరాబాద్:భారీ వర్షాలతో మున్నేరు వాగు పొంగి ప్రవహిస్తోంది. దీంతో జిల్లా ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రమత్తం చేశారు. శనివారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. మున్నేటికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పొంచి ఉందని తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.50 అడుగుల మేర ప్రవహిస్తోందని పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముందస్తు.. సహాయక చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు-
చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ముందుగా ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న 12 డివిజన్లలోని ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులను ఆదేశించారు. మంత్రి తుమ్మల ఆదేశాలతో అధికార యంత్రాంగం చర్యలు మొదలుపెట్టింది. మున్నేరు పరివాహక ప్రాంతంలోని డివిజన్లో పర్యటిస్తూ.. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తున్నారు అధికారులు. ఖమ్మం వద్ద ఉధృతంగా మున్నేరు ప్రవహిస్తుంది. 15 అడుగుల మేర ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలుపుతున్నారు. 16 అడుగులకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది. ఈ రాత్రికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు- అధికారులు చెబుతున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలను శాటిలైట్ ద్వారా గుర్తించి ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించింది.

## యూరియా బాధలు పట్టని సర్కార్



హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం అన్నదాతలు పడరాని పాట్లు- పడుతున్నా..ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదని బిఆర్ఎస్ మండిపడింది. ఒక్క యూరియా బస్తా కోసం నిద్రాహారాలు మాని రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద పడిగాపులు గాస్తున్నారు. భారీ క్యూలైన్‌లో నిల్చున్నప్పటికీ చివరి రైతు వరకు దొరుకుతుందో.. దొరకదో తెలియని అయోమయ పరిస్థితి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. మహబూబాబాద్ జిల్లా గూడూరులో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థకు సంబంధించిన వీడియోను మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ముసురు వానలో రైతన్నలు రోడ్డెక్కితే.. రేవంత్ సర్కార్ మాత్రం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో అన్నదాత కలత చెందుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. యూరియా కూడా సరఫరా చేయలేని దిక్కుమాలిన ప్రజాపాలన ఇది అని నిప్పులు చెరిగారు. అభయహస్తం కాదు.. రైతన్నల పాలిట భస్మాసుర హస్తం అయ్యింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు విమర్శించారు.

## బస్సు ప్రయాణంలోనూ మోసమా?

విశాఖపట్నం: ఉచిత బస్సు పేరుతో మహిళా ఆశలను బస్ టైర్ల కింద తొక్కేశారంటూ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు. శనివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళను మోసం చేశారంటూ చంద్రబాబు సర్కార్‌ని నిలదీశారు. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ మహిళను మోసం చేశారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 16రకాల బస్సులు ఉంటే కేవలం ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చారు. ఎన్నికలు ముందు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సుల్లో ప్రయాణం చేయొచ్చంటూ హామీ ఇచ్చారు. శ్రావణ శుక్రవారం రోజున మహిళలను చీటింగ్ చేశారు. మహిళలను మోసం చేయడం సూపర్ హిట్ నా..?. చీఫ్ మినిస్టర్ అంటే చంద్రబాబు చీటింగ్ మాస్టర్‌గా మారారు. కూటమి ప్రభుత్వం అంటే కోతల ప్రభుత్వంగా మారిందని వరుదు కల్యాణి దుయ్యబట్టారు. 16పదహారు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహిళలకు అనుమతి ఇవ్వాలి. పది 15 బస్సులు మారితే గానీ
తిరుపతి వెళ్లడం సాధ్యం కాదు. లగేజీతో మహిళలు 15 బస్సులు మారి తిరుపతి వెళ్లగలరా..?. తిరుపతి శ్రీకాళహస్తి కాణిపాకం అన్నవరం, విజయవాడ నో ఫ్రీ బస్.. రెండున్నర కోట్ల మంది మహిళను మోసం చేశారు. చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానాల ఖర్చు తగ్గించుకుంటే మహిళలు అందరూ అన్ని బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చని అంటూ వరుదు కల్యాణి కళ్యాణి వ్యాఖ్యానించారు.
లోకేష్ మీ మేనత్తలు ఏనాడైనా మీ నాన్నకు రాఖీలు కట్టారా?. మీ ఇంటి శుభకార్యాల్లో మీ మేనత్తలను మీ నాన్నా పిలిసారా?. హెరిటేజ్‌లో ఎంత వాటా మీ నాన్న మీ మేనత్తలకు ఇచ్చారు?. మహిళా గౌరవం గురించి మాట్లాడే అర్హత లోకేష్‌కు ఉందా?. పవన్ కళ్యాణ్ తల్లిని పది కోట్లు- ఖర్చు చేసి లోకేష్ తిట్టించలేదా? అంటూ వరుదు కల్యాణి ప్రశ్నించారు.

# కాళేశ్వర..మేడిగడ్డను కూల్చే కుట్రలు



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. కావాలనే అక్కడ రిపేర్లు చేయకుండా, నీటిని ఎత్తిపోయకుండా పడావుపెట్టారని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు- చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి, కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని ఆర్ఎస్పీ ఆరోపించారు. తెంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పట్ల సంచలన ఆధారాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 6:20 గంటలకు, మేడిగడ్డ పిల్లర్ల వద్ద భారీ శబ్దాలు వచ్చాయని మేడిగడ్డ అసిస్టెంట్ ఇంజనీర్ రవికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు 2023 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఆ ఎఫ్ఐఆర్ పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్ఎస్పీ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారు. ప్రాజెక్టు పిల్లర్‌కు పగుళ్లు రావు.. క్రస్ట్ గేట్లకు వస్తే రావొచ్చేమో. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పిల్లర్లకు కూడా పగుళ్లు రావు.. ఉష్ణోగ్రత తేడాతో గోడలకు పగుళ్లు వస్తాయి కానీ కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్కటే 20వ నెంబర్ పిల్లర్‌కి క్రాక్ వచ్చిందంటే, కచ్చితంగా బ్లాస్ట్ జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఏమాత్రం వరద లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ ఎలా కుంగిపోయింది.. అది కూడా ఒక్క పిల్లరే ఎలా కుంగిపోతుంది. 2022లో రికార్డు స్థాయిలో వరదలు వచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు తట్టు-కున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది. కిషన్ రెడ్డి లేఖ రాయగానే ఎన్‌డీఎస్ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టు-కునిపోతే ఎందుకు ఎన్డీఎస్ఏ అక్కడికు వెళ్ళలేదు. మేడిగడ్డ వద్ద పేలుళ్ల శబ్దాలపై ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడటంలేదు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉండాలి. అసాంఘిక శక్తులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇంకా ఎవరైనా అనేది తేల్చాలి. ఈ ముగ్గురి మొబైల్ ఫోన్స్ డేటా చెక్ చేస్తే వెంటనే దొరికేవాళ్ళు . భూపాలపల్లి పోలీసులు అప్పుడు వెంటనే పిల్లర్ల శాంపిల్స్, భూమి శాంపిల్, అక్కడ ఉండే మీటర్ రీడింగ్స్, సిస్మిక్ డేటా, కాల్ డీ-టె-యిల్స్ తీసుకొని ఉండాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. పిల్లర్లకు ఎక్కడా క్రాక్ రాదని ఇంజనీరింగ్ నిపుణులు చెప్తున్నారు. దీని వెనుక రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉన్నారా లేదా అనేది సిట్ ఏర్పాటు- చేసి తేల్చాలి. అసలు అక్కడ చిన్నస్థాయిలో ఏమైనా భూకంపాలు వచ్చాయా
లేదా అనేది తేల్చాలి. పేలుళ్ల కోణంలో ఎందుకు విచారణ జరగలేదు. పేలుళ్లపై ఇప్పటివరకు ఎవరి స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.

# సరోగసి పేరుతో శిశు విక్రయాలు

### పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ

### డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి

హైదరాబాద్: దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ- సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు- నమ్రత ఒప్పుకొన్నారు.
ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ- సెంటర్‌ను స్థాపించారు. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు
వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో



పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. - టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్
సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు- మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సుల్లో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామిఇ÷-చారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

### సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్

### సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్




వాషింగ్టన్: ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్ధాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు-చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా.. వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థం కలిగిన దేశమే..!
వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికి.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

## ఉలిక్కిపడిన ధర్మవరం.. ఉగ్రసంస్థలతో లింకులపై నోరు విప్పని నూర్ మహమ్మద్



ధర్మవరం: పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో ఫోన్‌లో చాటింగ్ చేస్తున్న శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం యువకుడు నూర్ మహ్మద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్ఐఏ, కౌంటర్ ఇంటెలిజెన్స్ నుంచి కీలక సమాచారం అందడంతో అప్రమత్తమైన ధర్మవరం పోలీసులు గత కొద్ది రోజులుగా అతనిపై నిఘాపెట్టారు. నిన్న రాత్రి నూర్ మహమ్మద్ ఇంటి పరిసరాల్లో రెక్కి నిర్వహించారు. తెల్లవారుజామున డీఎస్పీ నర్సింగప్ప ఆధ్వర్యంలో పోలీసుల బృందం నిందితుడి ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అతను ధర్మవరం మార్కెట్ సమీపంలోని సల్మాన్ బిర్యానీ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.నూర్.. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థల ప్రభావానికి లోనైనట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడు పాక్‌లోని ఉగ్రసంస్థలతో నిత్యం వాట్సాప్ చాటింగ్ చేస్తూ.. సుమారు 30 ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా ఉన్నట్టు గుర్తించారు. నిందితుడి ఇంట్లో కొన్ని సిమ్ కార్డులు, ఉగ్రవాదాన్ని ప్రేరేపించే పుస్తకాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని విశ్లేషిస్తున్నారు. సిమ్ కార్డులు ఎక్కడ కొనుగోలు చేశాడు? ఎలా వినియోగిస్తున్నాడు? ఒక్కో సిమ్ కార్డుతో ఎన్ని వాట్సాప్ గ్రూప్‌ల్లో సభ్యుడిగా ఉన్నాడు? ఏయే విషయాలపై చాటింగ్ చేశాడన్న విషయాలను పరిశీలిస్తున్నారు. ఫోన్ కాల్స్‌కు సంబంధించిన సమాచారం కోసం ఆయా సిమ్ నెట్ వర్క్ సంస్థల నుంచి సేకరించేందుకు అధికారికంగా మెయిల్స్ పెడుతున్నారు. సింధూర్ ఘటన తరువాత పాకిస్థాన్‌లోని తీవ్రవాద సంస్థలతో నూర్ మహమ్మద్ ఎక్కువ సార్లు మాట్లాడినట్టు సమాచారం.నిందితుడు నూర్ మహమ్మద్‌ను పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు విచారించారు. నిందితుడి కుటుంబంలో తగాదాల కారణంగా భార్య.. నూర్ మహమ్మద్‌ను వదిలి వేరుగా ఉంటున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే తాడిపత్రిలో ఓ మహిళతో ఇతనికి వివాహేతర సంబంధం ఉన్నట్టుగా గుర్తించిన పోలీసులు.. ఆమె గురించి మధ్యాహ్నం వరకు విచారించారు. పాకిస్థాన్ తీవ్రవాద సంస్థలతో ఆ మహిళకు కూడా ఏమైనా సంబంధాలు ఉన్నాయా?అన్న కోణంలో ప్రశ్నించారు. మార్కెట్ సమీపంలోని సల్మా బిర్యానీ హొటల్ చుట్టపక్కల కూడా నిందితుడికి సంబంధించిన కొంత సమాచారాన్ని పోలీసులు సేకరించారు. నిందితుడు నూర్ పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు, సాయంత్రం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కదిరిలో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. నూర్ మహమ్మద్‌కు న్యాయమూర్తి ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారు. అనంతరం నిందితుడిని ధర్మవరం పోలీసులు కడప జైలుకు తరలించారు.నూర్ మహమ్మద్‌ను విచారిస్తుండగానే ధర్మవరం ఎర్రగుంట కాలనీకి చెందిన రియాజ్ అనే ఆటో డ్రైవర్ భారతదేశానికి వ్యతిరేకంగా, పాక్‌కు అనుకూలంగా వాట్సాప్ డీపీ పెట్టుకున్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. రియాజ్‌ను కుడా అదుపులోకి తీసుకొని డీఎస్పీ కార్యాలయంలో విచారిస్తున్నారు. అయితే, నూర్ మహమ్మద్‌కు, రియాజ్‌కు సంబంధాలున్నట్లు పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదనేది సమాచారం.

## సెలవులతో శ్రీశైలంలో భక్తుల రద్దీ

### భారీగా తరలి వచ్చిన భక్తులు

నంద్యాల:శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం భక్తులు తరలివస్తున్నారు. వారాంతపురు వరుస సెలవులు రావటంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. పవిత్రమైన శ్రావణమాసం... జనాలు గుళ్ల బాట పట్టారు.
శ్రావణమాసం చివరి వారం కావడంతో శ్రీశైలం మల్లన్న ఆలయానికి పో-టె-త్తారు. మల్లన్న క్షేత్రంలో భక్తులు రద్దీ భారీగా పెరిగింది. కృష్ణాష్టమి విశేషమైన రోజు కావడంతో భక్తులు తెల్లవారుజామున పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తుల రద్దీ కారణంగా ఈనెల 18 వరకు శ్రీస్వామివారి గర్భాలయ,అభిషేకాలు సామూహిక అభిషేకాలు.. నిలిపివేశారు. శ్రీమల్లికార్జునస్వామివారి స్పర్శ దర్శనం
కూడా రద్దు చేసి భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్స్‌లు భక్తులతో నిండిపోయాయి. సర్వదర్శనానికి గంటల తరబడి వేచి చూస్తున్నారు. శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి అమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు గంట నుండి 2 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు కలుగకుండా అల్పాహారం... మంచినీరు ...బిస్కెట్స్... పాలు అందిస్తున్నామని ఆలయ ఈవో తెలిపారు.

## యువతకు వల వేసిన బీహార్ సిఎం

పాట్నా: బీహార్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటించారు. తాజాగా ఆయన శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు- నితీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన 2020లో ఇచ్చిన ఏడు హామీల్లో.. యువతకు ఉపాధి కల్పించడం కూడా ఉంది. గతంలో 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తామని ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని నితీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'మేము మరోసారి అధికారంలోకి వస్తే.. కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలని లక్ష్యంగా పెట్టు-కున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కు, స్వయం ఉపాధి పొందేవారికి ప్రభుత్వం వివిధ సౌకర్యాలను అందించడం ద్వారా ప్రోత్సహిస్తుంది. అలాగే కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందివ్వడం జరుగుతుంది.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి-4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్దతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మాండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పాననన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు- ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలసి రావడం లేదు. ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్‌ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్క య్యిందని బిఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్‌ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

# సిపిఐ జనసేవదళ్ శిక్షణ తరగతులు

**- శ్రామిక తాడిత పీడత జన సంరక్షణమే జనసేవాదళ్ లక్ష్యం**

**- మతోన్మాదాని తరిమికొడతాం**

**బేతంచర్ల :ఉత్తేజిత ప్రతినిధి:**



బేతంచెర్ల పట్టణంలో జనసేవదళ్ శిక్షణ శిబిరం సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఐ అరుణ పతాకావిష్కరణ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు,ఆవిష్కరించడం జరిగింది.జిల్లా నుండి వివిధ ప్రాంతాల నుండి వంద మంది జన సేవాదళ్ కార్యకర్తలు శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర ఉద్యమంలో వేలాదిమంది ప్రాణ త్యాగాలు చేసి తెచ్చుకున్న స్వాతంత్రాన్ని నిన్న ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగిరేసిన ప్రధాన మంత్రినరేంద్ర మోడీ బ్రిటిష్ పాలకులకు మోకాళ్లొడ్డిన ఆర్ఎస్ఎస్ వాళ్లని పొగడటం దుర్మార్గమని దేశంలోఅధికారంలోకి వచ్చిన 11 సంవత్సర కాలంలోరైతు.వ్యవసాయ. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరించడం నిరుద్యోగులను పెంచడం అంబానీ.ఆదానిలకు ఊడిగం చేయటం లాంటి పనులు చేయడమే కానీ.మహిళలకు పేదలకు రక్షణ కల్పించడం ఏమాత్రం బాధ్యత లేని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని విమర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగాఎన్నికల యంత్రాంగాన్ని తన చెప్పుల చేతులకు తీసుకొని దొంగ ఓట్లతో రాజ్యమేలుతున్న ప్రధాని తనకు ఎవరైనా ఎదురొస్తే సిబిసిఐ డిలతోఈడీలతో దాడులు చేపిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ అన్యోన్యంగా ఉన్న ప్రజల మధ్య కులమతాలు చిచ్చు పెడు తున్నాడని అన్నారు.జనసేవా దళ్ కార్యకర్తలు పకృతి వైపల్యా లకు వరద ప్రాంతాలలోఎదు రోడ్డి ప్రజలకు అండగా ఉండి వారికి రక్షించే బాధ్యతలని ఇవాళ జరుగుతున్న అరాచకాలకు మతోన్మాదులకు బుద్ధి చెప్పేందుకు రేపు జరగనున్న రాష్ట్ర మహాసభలలో ఎర్ర సైన్యం జనసేవా దళ్ కవాతు తొక్కి ప్రజలకు అండగా ఉండేం దుకు ముందుకు పోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాబా ఫక్రుద్దీన్, మోటా రాముడు,రాధా కృష్ణా,రమేష్ బాబు, ఏఐవైఎఫ్ నాయకులు నాగరాముడు, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు శివయ్య, నాగరాజు,సిపిఐ మండల నాయకులు దస్తగిరి, నాగరాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రదీప్, మధు,శ్రీకర్,సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సరోగసి పేరుతో శిశు విక్రయాలు

**పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ**

**డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి**



హైదరాబాద్: దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ- సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు- నమ్రత ఒప్పుకొన్నారు.

ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ- సెంటర్‌ను స్థాపించాను. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. -టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్

సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు- మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామిఇ÷-చారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

**సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్**

**సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్**




వాషింగ్టన్: ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్ధాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు- చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా.. వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమే..!

వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

## సెలవులతో శ్రీశైలంలో భక్తుల రద్దీ

### భారీగా తరలి వచ్చిన భక్తులు

నంద్యాల:శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం భక్తులు తరలివస్తున్నారు. వారాంతపురు వరుస సెలవులు రావటంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. పవిత్రమైన శ్రావణమాసం... జనాలు గుళ్ల బాట పట్టారు.

శ్రావణమాసం చివరి వారం కావడంతో శ్రీశైలం మల్లన్న ఆలయానికి పో-టె-త్తారు. మల్లన్న క్షేత్రంలో భక్తులు రద్దీ భారీగా పెరిగింది. కృష్ణాష్టమి విశేషమైన రోజు కావడంతో భక్తులు తెల్లవారుజామున పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తుల రద్దీ కారణంగా ఈనెల 18 వరకు శ్రీస్వామివారి గర్భాలయ,అభిషేకాలు సామూహిక అభిషేకాలు.. నిలిపివేశారు. శ్రీమల్లికార్జునస్వామివారి స్పర్శ దర్శనం

కూడా రద్దు చేసి భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్స్‌లు భక్తులతో నిండిపోయాయి. సర్వదర్శనానికి గంటల తరబడి వేచి చూస్తున్నారు. శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి అమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు గంట నుండి 2 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు కలుగకుండా అల్పాహారం... మంచినీరు ...బిస్కెట్స్... పాలు అందిస్తున్నామని ఆలయ ఈవో తెలిపారు.

## యువతకు వల వేసిన బీహార్ సిఎం

పాట్నా: బీహార్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటించారు. తాజాగా ఆయన శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు- నితీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన 2020లో ఇచ్చిన ఏడు హామీల్లో.. యువతకు ఉపాధి కల్పించడం కూడా ఉంది. గతంలో 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తామని ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని నితీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'మేము మరోసారి అధికారంలోకి వస్తే.. కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలని లక్ష్యంగా పెట్టు-కున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కు, స్వయం ఉపాధి పొందేవారికి ప్రభుత్వం వివిధ సౌకర్యాలను అందించడం ద్వారా ప్రోత్సహిస్తుంది. అలాగే కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందివ్వడం జరుగుతుంది.

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్: చంద్రశేఖర్ యం

# ఎర్రబారుతున్న పత్తి పంట... రైతులకు తీరని నష్టం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 16**



గత వారం రోజుగా కురుస్తున్న ముసురువానతో పత్తి పంటకు తెగులు సోకి వాడిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. సి.బెళగల్ మండలంలో 7వేల హెక్టార్లలో పత్తి పంట సాగు చేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు పత్తి పంటలు దెబ్బతిన్నాయి. పత్తి మొక్కలు ఎర్రబారి వాడు ముఖం పట్టి ఆకులు నేలవైపు వాలుతున్నాయి. లక్షల్లో పెట్టుబడి పెట్టి కాయలు కాసే సమయంలో ఇలా పంట వాడిపోవడం ఆందోళన కలిగిస్తుందని రైతులు వాపోతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో పత్తి పంట వర్షానికి, నీరు ఎక్కువై నిద్రవస్థకు చేరుకుంటుంది. పత్తి పంట పూత రాలీ ఎర్రబారుతుంది. దీంతో మొక్క కుళ్ళిపోతుందని రైతులు వాపోతున్నారు. పత్తితోపాటు, ఉల్లి, కంది పంటలు కూడా దెబ్బతిన్నాయి. రైతులు దిక్కుతోతని స్థితిలో పడిపోయారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు.. అన్నదాతకు అపార నష్టాన్ని మిగిల్చాయి. వానకాలం ప్రారంభంలో జూన్ నాటి నుంచి కూడా సి.బెళగల్ మండలంలో ఆశించినంత వర్షాలు కురవలేదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా జూన్లో విత్తనాలు విత్తారు.అయితే వర్షాలు కురకపోవడంతో అవి మొలకెత్తలేదు.దీంతో రెండోసారి విత్తనాలు విత్తాల్సిన దుస్థితి నెలకొంది.ఇటీవలే మోస్తారు వర్షం నుంచి భారీ వర్షాలు కురవడంతో చెరువులు, కుంటల్లో నీళ్లు చేరాయి. కాగా పంటలు నీట మునగడంతో చేతికొచ్చిన పంటలు నీటిపాలయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అప్పు తెచ్చి సాగు చేశా.. రైతు నాగేష్ పోలకల్**

నేను 5 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్న ఇప్పటివరకు లక్ష పెట్టుబడి పెట్టి పత్తి పంట సాగు చేశా, ఇటీవల కురిసిన వర్షాలతో పత్తి పంట ఐదు ఎకరాలు పూర్తిగా ఎర్రబారిపోయింది. దీంతో దాదాపుగా లక్షన్నర వరకు నష్టం వాటిల్లుతుందని, అప్పు తెచ్చి పంట చేసుకుంటే ఇలా జరగడం చాలా బాధగా ఉందని, భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

**వీలైనంత త్వరగా నీటిని తీసివేయాలి: ఎ.ఓ మల్లేష్ కుమార్**

అధిక వర్షాలు కురవడంతో పత్తి పంట వాడు ముఖం పట్టినట్లు , అలాగే ఎర్ర తెగులుకు సోకినట్టు గుర్తించాం. వర్షాధార పంటగా సాగుచేసిన పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా వీలైనంత త్వరగా తీసివేయాలి. వర్షపు నీరు ఎక్కువగా ఉన్నప్పుడు పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు ప్రతి లీటర్ నీటికి లేదా నానో యూరియా 2-4 మిల్లీలీటర్లు ప్రతి లీటర్ నీటికి కలిపి వారం వ్యవధిలో మారుమారుగా పిచికారి చేయాలి. అలాగే పత్తిలో నల్లి నివారణకు ప్రోఫోనోపాస్ లీటర్ నీటికి 2 ఎంఎల్,అదేవిధంగా అసిటామా ప్రైడ్ లేదా ఇమిడా క్లోరో ప్రైడ్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

అధిక వర్షాలకు ఎరుపెక్కిన పత్తి పంటలు.

# శ్రీకృష్ణుని,గోపిక వేషాధారణలో అలరించిన చిన్నారులు

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల వివిధ గ్రామాల యందు చిన్నారులు శ్రీకృష్ణుని,గోపికల వేషధారణలతో అలరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తల్లిదండ్రులు చిన్నారులను చక్కగా కృష్ణుని మరియు గోపికల వేషాధారణలో అలంకరించారు. అదేవిధంగా తుగ్గలి లోని నోవి స్కూల్ నందు,సాధన స్కూల్ నందు ఉపాధ్యాయులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. చిన్నారులతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కూడా వారు నిర్వహించారు.తుగ్గలి, జొన్నగిరి తదితర గ్రామాల యందు ప్రబోధా సేవా సమితి సభ్యులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

# వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 16**

సి.బెళగల్ మండలంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా ఆలయాలకు ప్రత్యేక అలంకరణ ద్వారా కొత్త శోభ సంతరించుకుంది. గొల్ల దొడ్డి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, నైవేద్య సమర్పణ చేసి కర్పూర హారతులు ఇచ్చారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో గోపూజ చేశారు. అనంతరం గ్రామంలోని స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి గ్రామ వీధుల్లో ఊరేగించారు. అలాగే పోలకల్ గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పగలంతా ఉపవాసం ఉండి కృష్ణుని పూజిస్తారు.

సాయంత్రం శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, ఎల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామివారికి నైవేద్యంగా అర్పించారు. గ్రామంలో శ్రీకృష్ణ విగ్రహమును పూజలో పడుకోబెట్టి. ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడారు. గ్రామ వీధుల్లో ఎత్తుగా ఉట్టి కట్టి యువకులు పోటీపడి ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

# సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**బేతంచెర్ల: ఉత్తేజిత ప్రతినిధి:**



బేతంచర్ల సరస్వతీ శిశు మందిర్ లోకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణ,గొల్లభామ,వేషధారణలతో కోలాటం,ఘోష్ వాయిద్యాలతో పట్టణ పురవీధుల్లోర్యాలీ నిర్వహించారు. అనంతరం మారుతీకృష్ణ,ఇంటి వద్ద ఉట్టి కొట్టి కోలాటం ఆడుకుంటూ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. అలాగే పట్టణంలో బుగానపల్లె వెళ్లే రహదారిలో గోపాలకృష్ణ బృందావనంలోఆలయంలో కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల కమిటీ సభ్యులు గౌరు హుస్సేన్ రెడ్డి,మధుమోహన్ రెడ్డి,మద్దిలేటి స్వామి,లక్ష్మినారాయణ,సురేశ్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు.



మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్

# శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో వేడుకగా ఆడికృత్తిక





**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 16**

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం ఆడికృత్తిక పర్వదినం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. మధ్యాహ్నం మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీ సుబ్బరాజు, సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాలకృష్ణ, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116 జయంతి మహోత్సవం



జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మొదటి సారి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న గారి జయంతి వేడుకలు బి.సి.సంక్షేమ సంఘ నాయకులు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 16:**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, రైతు బాంధవ్యుడు, "సర్దార్" అనే బిరుదుతో ప్రసిద్ధి చెందిన డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న గారు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడని, ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పనిచేశారు. స్ఫూర్తిదాయక జీవితం, అందరికి ఆదర్శమని, వారి త్యాగాలను మరువకుండా తప్పక స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ అన్నారు.శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని మీటింగ్ హాలు నందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, రైతు బాంధవ్యుడు, సర్దార్ బిరుదాంకితుడు " విప్లవ నాయకుడు " డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి మహోత్సవం సందర్భంగా శ్రీ లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి బి.సి, సంఘి క సంక్షేమ శాఖ అధికారులు, సంఘ నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ నివాళులు అర్పించారు. డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న గారు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడని, విశాఖపట్నం జిల్లాకు చెందినవారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, గౌతు లచ్చన్న గారు సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. "విప్లవ నాయకుడు" (Revolutionary Leader%) అనే బిరుదుతో ప్రసిద్ధి చెందారన్నారు. ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పనిచేశారని ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం సంక్షేమ సంఘాల నాయకులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన "విప్లవ నాయకుడిని" గుర్తించి మొదటి సారి రాష్ట్ర వ్యాప్తంగా ఆయన జయంతి ఉత్సవాన్ని నిర్వహిచూకోవడం హర్షించదగ్గ విషయమ న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ తుమ్మల చంగయ్య,

అసిస్టెంట్ బి.సి వెల్ఫేర్ అధికారి జ్యోత్స్న,జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రమేష్ బాబు, తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ నాగరాజు, సంఘ నాయకులు కిరణ్, వెంకట మణిబాబు, బీసీ సంఘ నాయకులు మనుశేఖర్,మల్లికార్జున, రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల భాగస్వామ్యంతో గోవులను రక్షించుకుందాం - సంస్కృతిని కాపాడుకుందాం

**టిటిడి ఈవో శ్రీ జె.శ్యామల రావు**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 16**



మన వేదాలు, పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతాస్వరూపాలైన గోవులను భక్తుల భాగస్వామ్యంతో రక్షించుకోవడం ద్వారా భారతీయ హైందవ సంస్కృతిని కాపాడుకుందామని టిటిడి ఈవో శ్రీ జె.శ్యామల రావు ఉద్ఘాటించారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో శనివారం గోకులాష్టమి సందర్భంగా గో పూజ మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా టిటిడి ఈవో మాట్లాడుతూ భారతీయ హైందవ సంప్రదాయంలో గోవులకు విశేషమైన స్థానం ఉందన్నారు. శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో మొత్తం 2,789 గోవులు ఉన్నాయని, అందులో 1827 ఆవులు, 962 ఎద్దులు, 7 ఏనుగులు , 5 గుర్రాలు-5 ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు తిరుమల, తిరుపతి, తిరుచానూరు గోశాలల్లో, అలిపిరి వద్ద గల సప్త గో ప్రదక్షిణ మందిరంలో "గోపూజ" నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతిరోజు తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో పూజా కైంకర్యాల నిమిత్తం దేశవాళీ గోవుల పాలు, పెరుగు, వెన్న, నెయ్యిని గోశాల నుండి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు దైవ కార్యక్రమాలకే కాకుండా టీటీడీ పరిధిలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లలో వేచి ఉండే భక్తులకు, చంటి బిడ్డలకు, వృద్ధులకు, అన్నప్రసాద వితరణ కేంద్రాలు, క్యాంటీన్లు, విద్యా సంస్థలు, ఆసుపత్రులకు ప్రత్యేకంగా పాలను సరఫరా చేస్తున్నట్లు తెలియజేశారు."పిండ మార్పిడి విధానము (%Embryo Transfer Technology%) ద్వారా మేలు రకమైన దేశవాళీ గోజాతిని అభివృద్ధి చేసేందుకు టీటీడీ శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయంతో (MOU) చేసుకున్నామన్నారు. ఇప్పటి వరకు పిండ మార్పిడి విధానంలో 47 మేలు రకమైన "సాహివాల్" జాతి దూడలు జన్మించినట్లు తెలిపారు.

ఉత్తమమైన దేశవాళీ గోజాతి పరిరక్షణలో భాగంగా, ఇప్పటివరకు 539 దేశవాళీ గోవులను దాతల సహకారంతో తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ శాలకు తీసుకుని రావడం జరిగిందన్నారు. ప్రస్తుతం మరో 500 ల దేశవాళీ గిర్, కాంక్రేజ్, థార్పార్కర్, రెడ్ సింధీ తదితర ఆవులను దాతల సహకారంతో ఎస్వీ గోశాలకు తీసుకురానున్నట్లు చెప్పారు.

టీటీడీ దేశవ్యాప్తంగా 195 ఆలయాలకు ఉచితంగా ఆవు, దూడలను అందించినట్లు తెలిపారు. అదేవిధంగా టీటీడీ అనుబంధ ఆలయాలలో "గుడికో గోమాత" పథకం ద్వారా గోశాల నుండి అందించిన గోమాతలకు భక్తులు నిత్యం "గోపూజ " నిర్వహిస్తున్నారన్నారు.గోశాలలో రూ.12.25 కోట్లతో "ఎస్వీ పశుదాణా తయారీ కేంద్రం" ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఇందులో గోశాలలలో ఉన్న దేశవాళీ గోవుల ఆరోగ్య పరిరక్షణ, అధిక పాల ఉత్పత్తికి అవసరమైన, నాణ్యమైన మేలురకపు "సమతుల్య పశుదాణా"ను ఉత్పత్తి చేసి, సరఫరా చేయడం జరుగుతోందన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, పోషణ, నిర్వహణ, సంతానోత్పత్తి, సంక్షేమ కార్యకలాపాలపై విలువైన సలహాలు, సిఫార్సులు అందించేందుకు, టిటిడి గోశాలలో జరుగుతున్న సాధారణ కార్యకలాపాలను మరింత మెరుగుపర చడానికి గోశాల నిపుణులు కమిటీని ఏర్పాటు చేసామన్నారు. ముందుగా టిటిడి ఈవో గజరాజులకు పండ్లు అందించిన అనంతరం వేణుగోపాల స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడినుంచి గో మందిరానికి చేరుకుని, గోవు, దూడకు శాస్త్రబద్ధంగా పూజలు నిర్వహించి పూల దండలు వేసి, నూతన వస్త్రాలు సమర్పించారు. దాణా, మేత తినిపించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తనల ఆలాపన, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి 8.30 గంటల వరకు హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులు హరికథా పారాయణం చేయనున్నారు. గోశాల సంచాలకులు శ్రీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు, సివి అండ్ ఎస్ వో శ్రీ మురళీకృష్ణ, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ శ్రీ సి.దివాకర్ రెడ్డి ఇతర అధికార ప్రముఖులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పోలకల్‌లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 16**



సి.బెళగల్ మండలంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. కొత్తకోట, కే సింగవరం, ముడుమాల, కొండాపురం, గుండ్రేవుల, సంగాల, మారందొడ్డి, బురాన్ దొడ్డి, గ్రామాలలో పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా ఆలయాలకు ప్రత్యేక అలంకరణ ద్వారా కొత్త శోభ సంతరించుకుంది. గొల్ల దొడ్డి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, నైవేద్య సమర్పణ చేసి కర్పూర హారతులు ఇచ్చారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో గోపూజ చేశారు. అనంతరం గ్రామంలోని స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి గ్రామ వీధుల్లో ఊరేగించారు. అలాగే పోలకల్ గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పగలంతా ఉపవాసం ఉండి కృష్ణుని పూజిస్తారు. సాయంత్రం శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, ఎల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామివారికి నైవేద్యంగా అర్పించారు. గ్రామంలో శ్రీకృష్ణ విగ్రహమును పూజలో పడుకోబెట్టి. ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడారు. గ్రామ వీధుల్లో ఎత్తుగా ఉట్టి కట్టి యువకులు పోటీపడి ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

# చుండ్రు తగ్గడమే కాదు.. జుట్టు పెరుగుతుంది..





చుండ్రుతో చాలా మంది బాధపడతారు. దీని వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇరిటేట్‌గా ఉంటుంది. అలాంటి వారు ఎలాంటి చిట్కాలు పాటిస్తే సమస్య నుంచి బయటపడతారో ఇప్పుడు చూద్దాం.

చాలా మంది ఎదుర్కొనే సమస్యల్లో చుండ్రు ఒకటి. చుండ్రు కుదుళ్ళు, స్కాల్ప్‌ని పట్టుకోవడం వల్ల చాలా ఇరిటేట్‌గా ఉంటుంది. దీనిని దూరం చేసేందుకు ఎన్నో షాంపూలు, టిప్స్ వంటివి ట్రై చేసినా పెద్దగా రిజల్ట్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేయాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోండి.

చుండ్రు ఎందుకొస్తుంది.. స్కాల్ప్ మీద డెడ్ స్కిన్ సెల్స్ పేరుకుపోవడం వల్ల చుండ్రు కనిపిస్తుంది. స్కాల్ప్‌పై డెడ్ స్కిన్ సెల్స్ ఏర్పడటం వల్ల తరుచుగా దురద, ఇబ్బందిగా ఉంటుంది. తల దువ్వినప్పుడు చుండ్రు రాలుతుంటుంది. స్కాల్ప్ ఎక్కువగా జిడ్డుగా ఉన్నా కూడా చుండ్రు వస్తుంది. ఈ సమస్య దూరమయ్యేందుకు ఏమేం చేయొచ్చో ఇప్పుడు చూద్దాం.

మెంతులు.. మెంతులు చుండ్రు తగ్గేందుకు మెంతులు బాగా ఉపయోగపడతాయి. దీని వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. పైగా జుట్టు పెరుగుతుంది. దీని వల్ల అదనపు నూనెని దూరమవుతుంది.



ఆలివ్ ఆయిల్.. జుట్టుని కాపాడడంలో ఆలివ్ ఆయిల్ కీ రోల్ పోషిస్తుంది. ఆలివ్ ఆయిల్ జుట్టుని పెరిగేలా చేస్తుంది. జుట్టుకి అవసరమైన మాయిశ్చరైజ్‌ని అందిస్తుంది. జుట్టుని పెరిగేలా చేస్తుంది. ఆలివ్ ఆయిల్ జుట్టుకి మెరుపు తీసుకొచ్చి హెల్దీగా చేస్తుంది.

పెరుగు.. చుండ్రుని దూరం చేయడంలో పెరుగు కూడా బాగా పనిచేస్తుంది. జుట్టుని హెల్దీగా చేస్తుంది. పెరుగులోని ఎన్నో పోషకాలు జుట్టు కుదుళ్ళని మెరుగ్గా చేస్తుంది. మంచి పోషణని అందించి జుట్టు పెరుగుదలకి హెల్ప్ చేస్తుంది. ఇందులో ఇందులోని లాక్టిక్ యాసిడ్ జుట్టు పెరుగుదలకి చాలా మంచిది. ప్యాక్ కోసం.. ముందుగా మెంతులని తీసుకుని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పెరుగు, ఆలివ్ ఆయిల్ వేసి మిక్సీ వేయాలి. మాస్క్‌ని జుట్టు, తలకి అప్లై చేసి క్లీన్ చేసుకోండి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే ఫలితం ఉంటుంది. వీటి వల్ల కేవలం చుండ్రు సమస్య మాత్రమే కాదు. జుట్టుకి సంబంధించిన చాలా సమస్యలు కూడా దూరమవుతాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# టీతో వీటిని తింటే రక్తహీనత సమస్య..



ఫుల్ టెన్షన్‌లో ఉన్నప్పుడు ఓ టీ తాగితే మజానే వేరు. టీలోని కెఫిన్ బ్రెయిన్ పనులను ప్రేరేపిస్తుంది. అలసటని దూరం చేసి హ్యాపీ ఫీల్‌ని ఇస్తుంది. అయితే, తక్కువగా తాగడం మంచిది. అదే విధంగా, టీతో పాటు కొన్ని ఫుడ్స్ తీసుకోకపోవడమే మంచిది. దీని వల్ల అజీర్ణ సమస్యలు వస్తాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..

ఫ్రోజెన్ ఫుడ్స్.. ఫ్రిజ్ నుంచి పెట్టిన ఫుడ్స్ కూడా తీసుకుని టీలు తాగడం అస్సలు మంచిది కాదు. ఐస్ క్రీమ్స్, బఠానీలు, స్వీట్ కార్న్ వంటి పదార్థాలు తీసుకోకపోవడం మంచిది. వీటికి కనీసం రెండు, మూడు గంటల గ్యాప్ ఇచ్చి టీ తీసుకోవాలి.



పిండి వస్తువులు..చాలా మందికి టీ తాగుతూ వేడి వేడి బజ్జీలు, బోండా, పకోడి వంటివి తినడం అలవాటు. కానీ, అది ఇబ్బందిగా మారుతుంది. వర్షం పడుతున్నప్పుడు ఇలా తీసుకోవడం చాలా మందికే ఇష్టం. కానీ, అస్సలు మంచిది కాదు. ఎప్పుడో ఓసారి అయితే పర్లేదు. ఇలా నూనెలో వేయించిన పదార్థాలు తీసుకుంటే పేగుల్లో పుండ్లు మొదలైన పేగు క్యాన్సర్ వంటి సమస్యలు వస్తాయి.



పెరుగు.. టీ తాగేటప్పుడు పెరుగుతో తయారైన ఫుడ్స్ తీసుకోవద్దు. కానీ, కొంతమందికి తిన్న తర్వాత టీ తాగడం అలవాటు ఉంటుంది. పెరుగు తిన్న వెంటనే టీ తీసుకోకపోతే మంచిది. ఎందుకంటే, పెరుగు తినడం వల్ల మన జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా ఉత్పత్తి అవుతుంది. టీ తాగితే ఆ మంచి బ్యాక్టీరియా నశించి సమస్య ఏర్పడుతుంది. దీంతో కడుపు ఉబ్బరం, నొప్పి వంటి సమస్యలు వస్తాయి.

పండ్లు.. సాధారణంగా ఆఫీస్‌లో జాబ్ చేసేవారు తమ బ్రేక్‌ఫాస్ట్ టైమ్‌లో పండ్లు తీసుకుంటారు. అలాంటి వారు టీ కూడా తీసుకుంటారు. ఇది అస్సలు మంచిది. వేడివేడి టీతో పండ్లని తీసుకోవద్దు. రెండూ శరీరంలోకి వెళ్ళినప్పుడు కడుపులో ఇబ్బంది తలెత్తుతుంది. ఉప్పగా, ఆమ్లంగా మారుతుంది. గుండెల్లో మంట వస్తుంది.



నిమ్మరసం.. నిమ్మరసం వంటి విటమిన్ సి ఫుడ్స్ టీతో కలిపి తీసుకోవద్దు. సిట్రిక్ ఆస్కార్బిక్ యాసిడ్ అనేది టీలోని కెఫిన్‌తో కలిసి జీర్ణ సమస్యలకి కారణమవుతుంది. దీంతో ప్రేగు సంబంధిత సమస్యలు వస్తాయి. దీని కారణంగా అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. టీ తాగడానికి గంట ముందు, తర్వాత నిమ్మరసం, సిట్రిక్ ఫుడ్స్ తీసుకోవద్దు.

ఐరన్ ఫుడ్స్.. ఐరన్ ఫుడ్స్ ఆరోగ్యానికి మంచిదే కానీ, తిన్న గంటలోపే టీ తాగడం మంచిది. లేకపోతే, మీరు తినే ఫుడ్స్‌లో నుంచి ఐరన్ గ్రహించకుండా చేస్తుంది. మనకు తెలియకుండా చేసిన ఈ పని వల్ల శరీరంలో పోషకాలు లోపించి రక్తహీనత సమస్య కూడా వస్తుంది.



పసుపు.. టీ తాగేటప్పుడు పసుపు ఉన్న ఫుడ్‌ని తీసుకోవద్దు. పసుపులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, ఇతర యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలో మంచి లాభాలను తీసుకొస్తాయి. దీంతో రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వులని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. అయితే, వాటిని టీతో తీసుకుంటే పసుపులోని గుణాలు పూర్తిగా నశించిపోతాయి. దాంతో పాటు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం వంటి సమస్యలొస్తాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# భోజనం తర్వాత తింటే బరువు పెరుగుతారు..





అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గాలనుకోవడం, బరువు తక్కువగా ఉన్నవారు పెరగాలనుకోవడం కామన్. కొంతమందికి ఏం తిన్నా బరువు పెరగారు. వారి షేప్ మారదు. చూడ్డానికి చాలా సన్నగా ఉండడం కూడా బాగోదు. అలా కాకుండా బరువు కాస్తా పెరగాలంటే నెయ్యి, బెల్లం కలిపి తినాలి.

నెయ్యి, బెల్లం.. నెయ్యి ఆరోగ్యానికి చాలా మంచిది. బెల్లంలో కూడా ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఈ రెండు కూడా స్వచ్ఛమైనవి కావాలి. ఇలా రెండింటిని కలిపి తీసుకుంటే జీవక్రియ పెరుగుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు. ఈ రెండింటిని కలిపి తీసుకోవచ్చు. జీర్ణ సమస్యలు ఉన్న వారు ఆవు నెయ్యి తీసుకోవడం మంచిది. గేదె పాలతో తయారైన నెయ్యి జీర్ణమవ్వడానికి చాలా టైమ్ పడుతుంది.

బెనిఫిట్స్.. బెల్లం, నెయ్యిలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఈ రెండు బాడీలో కొవ్వుని పెంచవు. కానీ, కండరాలని, ఎముకలని బలంగా చేస్తుంది. బాడీ మాస్‌ని పెంచుతాయి. మీ బాడీని బలంగా చేస్తాయి. చర్మ కణాలు.. ఈ రెండూ అటువంటి ఆహారాలు శరీరాన్ని లోపల నుండి ఆరోగ్యంగా చేస్తాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే బాడీలోని హెల్దీ కణజాలాలు, చర్మకణాలు, వెంట్రుకలు, గోర్లని ఆరోగ్యంగా చేస్తాయి. దృష్టి సమస్యలు తగ్గేలా చేస్తాయి.





దేశీ ఆవుపాలతో తయారైన నెయ్యి.. ఆయుర్వేదం ప్రకారం, దేశీ ఆవుపాలతో తయారైన స్వచ్ఛమైన నెయ్యి బాడీలో రోగాలను పెంచే వాత, పిత్త అనే రెండు దోషాలను శాంతపరుస్తుంది. బెల్లం ప్రభావంలో వేడిగా ఉంటుంది. కానీ, వాడినట్లైతే, వేసవిలో శరీరాన్ని చల్లబరుస్తుంది. చలికాలంలో బాడీని వేడిగా మారుస్తుంది.

ఎలా తీసుకోవాలి.. ఓ చెంచా బెల్లం పొడి, ఓ చెంచా నెయ్యి తీసుకోండి. రెండింటిని బాగా కలపండి. ఆహారంతో కలిపి అయినా తీసుకోవచ్చు. తిన్న తర్వాత అయినా తీసుకోవచ్చు. సుమారు ఓ నెల పాటు ఇలా చెంచా బెల్లం, నెయ్యి కలిపి తీసుకుంటే మీరు అనుకున్న విధంగా బరువు పెరిగే అవకాశం ఉంది. తర్వాత మీరు కావాలనుకుంటే తినొచ్చు. లేదా మానేయొచ్చు. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



# భోజనం తర్వాత..



కొందరు భోజనం చేసిన వెంటనే.. తీవ్రస్థాయి శారీరక శ్రమలో పాల్గొంటారు. దీనివల్ల జీర్ణక్రియ ప్రక్రియకు అంతరాయం ఏర్పడుతుంది. ఎందుకంటే, మన శరీరం శారీరక కార్యకలాపాల సమయంలో కండరాలకు రక్త ప్రవాహాన్ని పంపుతుంది, జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణ తక్కువగా ఉంటుంది. దీనివల్ల.. పొట్టలో అసౌకర్యం, తిమ్మిరి, జీర్ణక్రియ నెమ్మదిగా జరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. మీ భోజనం చేసిన తర్వాత.. కనీసం గంట గ్యాప్ ఇచ్చి వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

తిన్నవెంటనే.. తీవ్రమైన శారీరక శ్రమ వద్దు.. కొందరు భోజనం చేసిన వెంటనే.. తీవ్రస్థాయి శారీరక శ్రమలో పాల్గొంటారు. దీనివల్ల జీర్ణక్రియ ప్రక్రియకు అంతరాయం ఏర్పడుతుంది. ఎందుకంటే, మన శరీరం శారీరక కార్యకలాపాల సమయంలో కండరాలకు రక్త ప్రవాహాన్ని పంపుతుంది, జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణ తక్కువగా ఉంటుంది. దీనివల్ల.. పొట్టలో అసౌకర్యం, తిమ్మిరి, జీర్ణక్రియ నెమ్మదిగా జరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. మీ భోజనం చేసిన తర్వాత.. కనీసం గంట గ్యాప్ ఇచ్చి వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.



నీళ్లు ఎక్కువగా తాగొద్దు.. మన రోజుకు సరిపడా నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా అవసరం, కానీ భోజనం చేసిన వెంటెనే నీళ్లు ఎక్కువగా తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. తిన్న వెంటనే నీళ్లు తాగితే.. కడుపులోని యాసిడ్స్ డైల్యూట్ అవుతాయి. దీని కారణంగా, జీర్ణక్రియ ప్రక్రియపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిగా జరుగుతుంది. మీరు భోజనానికి, అరగంట తర్వతా నీళ్లు తాగొచ్చని అంటున్నారు.



పడుకోవద్దు.. భోజనం చేసిన వెంటనే చాలా మందికి పడుకునే అలవాటు ఉంటుంది. దీని కారణంగా అసౌకర్యం, గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు ఎదురువుతాయి. ఇది జీర్ణక్రియ ప్రక్రియకు అతరాయం కలిగిస్తుంది. తిన్న తర్వాత కనీసం గంట పాటు పడుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. జీర్ణాశయం ద్వారా..ఆహారాన్ని మరింత ప్రభావవంతంగా తరలించడంలో గురుత్వాకర్షణ సహాయం చేస్తుంది. ఇది కడుపు యాడిస్స్.. అన్నవాహికలోకి తిరిగి ప్రవహించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ రాకుండా నివారిస్తుంది. తిన్న తర్వాత పడుకుంటే.. త్వరగా బరువు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.?



కాఫీ, టీ వద్దు.. కొంతమంది భోజనం చేసిన తర్వాత.. కాఫీ, టీ తాగుతుంటారు. కెఫిన్ పోషకాల శోషణను అడ్డుకుంటుంది, ముఖ్యంగా కాల్షియం, ఐరన్ శోషణపై ప్రభావం చూపుతుంది. భోజనం చేసిన గంట తర్వాత కానీ కాఫీ, టీ తాగకూడని నిపుణులు అంటున్నారు.

నోటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు.. తిన్న తర్వాత కచ్చితంగా బ్రష్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. ఆహార కణాలు మీ దంతాల మీద, వాటి మధ్య ఖాళీలలో మిగిలిపోయినప్పుడు, అవి కావిటీస్, చిగుళ్ల వ్యాధికి దారి తీస్తుంది. మీ నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బ్రషింగ్, ఫ్లాసింగ్ వంటి పద్ధతులను ఫాలో అవ్వండి. బ్రషింగ్ ఆహార అవశేషాలను తొలగిస్తుంది, ఫలకం ఏర్పడకుండా సహాయపడుతుంది.

గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# జుట్టుకు హెన్నా అప్లై చేస్తే.. ఎన్ని లాభాలో...?









లైఫ్‌స్టైల్ మార్పులు, ఒత్తిడి, కాలుష్యం, చెడు ఆహార అలవాట్ల కారణంగా చిన్నవయస్సులోనే జుట్టు తెల్లబడుతుంది. చాలామంది తెల్ల జుట్టును కవర్ చేయడానికి హెన్నా అప్లై చేస్తూ ఉంటారు. హెన్నా కేవలం తెల్ల జుట్టును కవర్ చేయడమే కాదు.. కేశపోషణకు తోడ్పడుతుంది. గోరింటాకు జుట్టు కుదళ్లను దృఢంగా మార్చడానికి, కండిషన్ చేయడానికి, పోషణ అందించడానికి సహాయపడుతుంది. జుట్టుకు హెన్నా అప్లై చేస్తే ఎలాంటి లాభాలు పొందవచ్చో ఈ స్టోరీలో చూద్దాం.

జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.. హెన్నాలోని యాంటీఆక్సిడెంట్లు హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తాయి. జుట్టుకు హెన్నా అప్లై చేస్తే.. ఒత్తుగా పెరుగుతుంది. ఈ యాంటీఆక్సిడైజింగ్ లక్షణాలు యూవీ కిరణాల నుంచి సూర్యరశ్మి కారణంగా జుట్టు రాలకుండా కాపాడతాయి. గోరింటాకు హెయిర్ ఫాలికల్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, స్కాల్ప్‌ను హెల్తీగా ఉంచుతుంది. ఇది క్రమంగా, జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది.?

దెబ్బతిన్న జుట్టును రిపేర్ చేస్తుంది.. ఫ్రీ రాడికల్స్ ఉత్పత్తిలో అసమతుల్యత కారణంగా ఆక్సీకరణ ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది జుట్టు రాలడం, జుట్టు దెబ్బతినడం, విరగడం, చిన్నతనంలోనే జుట్టు నెరసిపోవడానికి కారణం అవుతుంది. హెన్నాలో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి, ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడతాయి. మీ జుట్టుకు హెన్న అప్లై చేస్తే.. దెబ్బతిన్న జుట్టును రిపేర్ చేస్తాయి.

న్యాచురల్ కండీషనర్.. హెన్నా జుట్టు, స్కాల్ప్‌కు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఇది జట్టును లోతుగా శుభ్రపరుస్తుంది, తేమనందిచి, కండీషన్ చేస్తుంది. మీ జుట్టును పట్టుకుచ్చులా మారుస్తుంది. మీరు పొడి జుట్టుతో ఇబ్బంది పడుతుంటే.. హెన్నా అప్లై చేసుకోండి.

హెన్నాలోని యాంటీ ఫంగల్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు దురద, చికాకును అదుపులో ఉంచుతాయి.

చుండ్రుకు చెక్ పెడుతుంది.. హెన్నాలోని యాంటీ ఫంగల్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు దురద, చికాకును అదుపులో ఉంచుతాయి. చుండ్రు సమస్యను నివారిస్తాయి.?

జుట్టు రంగును మెరుగుపరుస్తుంది.. హెన్నా అనేది ఒక ప్రసిద్ధ సహజమైన హెయిర్ డై, ఇదిజుట్టు సహజ వర్ణద్రవ్యాన్ని మెరుగుపరుస్తుంది. చిన్నతనంలోనే జుట్టు తెల్లబడకుండా రక్షిస్తుంది.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# గ్రీన్ క్లే మాస్క్ వాడితే...





గ్రీన్ క్లే మాస్క్, గ్రీన్ స్టిక్ అని ఫుల్ పాపులర్ అవుతున్న మాస్క్‌ని వాడేందుకు చాలా మంది ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. నిజంగా దీనిని వాడితే లాభాలు ఉంటాయా. ఎలాంటి చర్మ సమస్య లున్నవారు ఈ క్లే మాస్క్ వాడొచ్చు. పూర్తి వివరాలు తెలుసుకోండి. మొటిమలు, మచ్చలు.. క్లే మాస్క్ అంటేనే చర్మానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల చర్మంపై ఉన్న చాలా సమస్యలు దూరమవు తాయి. అందులో ఈ గ్రీన్ క్లే మాస్క్ కూడా ఒకటి. దీనిని వాడడం వల్ల చర్మంపై ఉన్న మురికి, టాక్సిన్స్ దూరమైపోతాయి. ఇక మొటిమలు, మచ్చలు తగ్గడానికి కూడా చాలా మంచిది.

ఎక్స్‌ఫోలియేషన్.. చర్మానికి రెగ్యులర్‌గా ఎక్స్‌ఫోలియేషన్ చేయడం మంచిది. దీని వల్ల చర్మంపూ ఉన్న నూనె ఉత్పత్తి తగ్గుతుంది. జిడ్డు చర్మం, మొటిమలు వంటి సమస్యలు ఉన్నవారు ఈ క్లే మాస్క్ వాడడం చాలా మంచిది. గ్రీన్ క్లే మాస్కో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీనిని వాడడం వల్ల చర్మ వాపు తగ్గించి తాజాగా కనిపించేలా చేస్తుంది. చాలా మందికి ముడతలు, వలయాలు వంటి సమస్యలు ఉంటాయి. ఈ మాస్క్ వాడడం వల్ల చాలా వరకూ ఆ సమస్యలు తగ్గి చర్మం తాజాగా యవ్వనంగా మారుతుంది.

కాంతివంతంగా..

చర్మం కాంతివంతంగా మార్చడంలో గ్రీన్ క్లే మాస్క్ హెల్ప్ చేస్తుంది. దీనిని రెగ్యులర్‌గటా వాడితే చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. పడుకునే ముందు ఈ మాస్క్ వాడడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. మాయిశ్చరైజర్.. గ్రీన్ క్లే అనేది ఓ సహజ మాయిశ్చరైజర్. దీనిని వాడడం వల్ల ముఖం హైడ్రేట్ అవుతుంది. చర్మం మృదువుగా కూడా మారుతుంది. రెగ్యులర్‌గా వాడడం మంచిది.

సన్‌స్క్రీన్.. గ్రీన్ క్లే అనేది నేచురల్ సన్‌స్క్రీన్. దీన్ని రోజూ వాడడం వల్ల మీ చర్మాన్ని యూవీ రేస్ నుంచి కాపాడుకోవచ్చు. సో, రెగ్యులర్‌గా వాడితే చాలా లాభాలు ఉన్నాయి. కాబట్టి, హ్యాపీగా వాడొచ్చు. అలర్జీ.. ఈ గ్రీన్ క్లే మాస్క్‌ని వాడిత అలర్జీల సమస్య చాలా వరకూ తగ్గుతుంది. దీని వల్ల హ్యాపీగా దీనిని వాడుకోవచ్చు. అయితే, ముందుగా చర్మాన్ని క్లీన్ చేసుకుని వాడాలి. అదే విధంగా, ఈ మాస్క్ వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేయడం మరువొద్దు. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# వైసీపీ అంటే టీడీపీ వాళ్లకు ఇంత ప్రేమ ఉందా..



పులివెందుల: జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ వాళ్ల అభిమానం చూసి వైఎస్సార్సీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఆశ్చర్యపోయారు. టీడీపీ ఏజెంట్లు 683 ఓట్లు వేయడం విశేషం. పదివేల ఓట్ల మెజారిటీ కోసం టీడీపీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదని ఎద్దేవా చేశారు. గండికోట కేసును కూడా పక్కన పెట్టారని విమర్శించారు. ఎన్నికలు సక్రమంగా జరిగాయా లేదా అని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. నంద్యాల ఉప ఎన్నిక గుర్తు చేశారు. పులివెందులలో వైఎస్సార్‌సీపీ అంటే టీడీపీ వాళ్లకు ఇంత అభిమానం ఉందని తాను అనుకోలేదన్నారు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం కార్యనిర్వాహక అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి . పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీకి 683 ఓట్లు వేసిన టీడీపీ ఏజెంట్లకు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ ఏజెంట్లకు వైఎస్సార్‌సీపీ అంటే ఇంత అభిమానం ఉందని తనకు ఇప్పుడే తెలిసిందన్నారు. పులివెందులలో 10,000 ఓట్ల మెజారిటీ సాధించాలని టీడీపీ నాయకులు అనుకున్నారు.. కానీ అనుకున్నంత మెజారిటీ రాకపోవడంతో వారు బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎందుకు మెజారిటీ తగ్గిందనే దానిపై వారు ఆలోచనలో పడ్డారన్నారు.

పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల గెలుపుపై ప్రెస్‌మీట్లలో టీడీపీ నేతలు పైకి సంతోషంగా ఉన్నా, మనసులో బాధపడుతున్నారన్నారు. కేవలం పదివేల ఓట్ల కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, పోలీసులు అందరూ చేశారని.. గండికోట బాలిక హత్య కేసు విచారణను కూడా పక్కన పెట్టారని విమర్శించారు. వైఎస్ జగన్ బలమైన నాయకుడు కాబట్టే ఇంత యంత్రాంగం దిగిందన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల గురించి ప్రజలకు బాగా తెలుసని.. ఎన్నికలు సక్రమంగా జరిగాయా లేదా రిగ్గింగ్ జరిగిందా అనే విషయాలను ప్రజలు గమనిస్తూ ఉంటారన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో జగన్ అభ్యర్థిని ఓడిస్తే వైఎస్ఆర్సీపీ అయిపోయినట్లే అనుకోవడం టీడీపీ పొరపాటన్నారు. గతంలో నంద్యాల ఉప ఎన్నికలో కూడా ఇలాగే జరిగిందని గుర్తు చేశారు. నంద్యాలలో ఓడించినాః.., ఆ తర్వాత 151 సీట్లతో గెలిచామన్నారు. నంద్యాలలోనే 35 వేల మెజారిటీ వచ్చిందని ఆయన చెప్పారు. పులివెందులలో కూడా అదే జరుగుతుందన్నారు.

**పులివెందులలో టీడీపీ గెలుపు**

కడప జిల్లా పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ విజయం సాధించింది.. ఈ నెల 12న పోలింగ్ నిర్వహించగా.. గురువారం కౌంటింగ్ నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6,033 ఓట్ల మెజారిటీతో గెలిచారు.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి హేమంత్‌రెడ్డికి కేవలం 683 ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటు కడప జిల్లా ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూడా టీడీపీ గెలిచింది.. ఆ పార్టీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్లతో గెలుపొందారు.

## శ్రీవారితో పెట్టుకుంటే అంతే మరి!

తిరుమల: టీడీపీ ఎంపీ శబరి పేరుతో నకిలీ సంతకం చేసిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుమల దర్శనం కోసం ఒక లేఖను ఫోర్జరీ చేసి రవితేజ అనే వ్యక్తికి ఇవ్వడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఉద్యోగాలు, బదిలీల కోసం కూడా ఇలాంటి మోసాలకు పాల్పడ్డాడా అని పోలీసులు విచారణ చేస్తున్నారు.

టీడీపీ ఎంపీ సంతకం ఫోర్జరీ వ్యవహారం కలకలం రేపింది. సంతకం ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలు తయారుచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నంద్యాల జిల్లా వెలుగోడు మండలం గుంతకందాల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు.. ప్రస్తుతం నంద్యాల పట్టణంలోని బైర్‌మల్ వీధిలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. అతడి అన్నకు పరిచయం ఉన్న రవితేజ అనే మరో వ్యక్తి దగ్గర డబ్బులు తీసుకుని.. తిరుమల దర్శనం కోసం ఓ లేఖను ఇచ్చాడు. ఆ లేఖపై నంద్యాల ఎంపీ శబరి సంతకం ఫోర్జరీ చేశాడు. ఆ లేఖతో రవితేజ కుటుంబం తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళ్లింది. అయితే ఆ లేఖను దర్శనం కోసం టీటీడీ జేఈవో ఆఫీసులో ఇచ్చారు.

శ్రీవారి దర్శనం కోసం ఇచ్చిన లేఖ కొంచెం తేడాగా కనిపించింది.. టీటీడీ అధికారులకు అనుమానం వచ్చి వెంటనే ఎంపీ కార్యాలయాన్ని సంప్రదించారు. ఆ లేఖ గురించి ఫోన్‌లో ఆరా తీశారు. అయితే తాము తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఎవరికీ ఏ లేఖ ఇవ్వలేదని ఎంపీ శబరి కార్యాలయం సిబ్బంది టీటీడీ అధికారులకు తేల్చి చెప్పారు. అప్పుడు టీటీడీ అధికారులు రవితేజను నిలదీస్తే.. అప్పుడు వెంకటేశ్వర్లు బండారం బయటపడింది. వెంకటేశ్వర్లు దగ్గర తాను ఈ లేఖను కొనుగోలు చేసినట్లు రవితేజ చెప్పారు.. దీంతో మళ్లీ ఎంపీ కార్యాలయానికి టీటీడీ అధికారులు సమాచారం అందించారు.. ఎంపీ సంతకం ఫోర్జరీ అయినట్లు తేలింది.

ఆ వెంటనే ఎంపీ శబరి పీఏ బైరెడ్డి దినేష్ నంద్యాల వన్‌టౌన్ పోలీసుల్ని ఆశ్రయించారు. వెంకటేశ్వర్లు సంతకం ఫోర్జరీ చేయడంపై ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు. అతడిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. ఈ లేఖ వ్యవహారంపై ప్రశ్నిస్తున్నారు. అయితే అరెస్టైన వెంకటేశ్వర్లుపై పలు ఆరోపణలు ఉన్నాయి. వెంకటేశ్వర్లు పలువురు ప్రజాప్రతినిధుల పేర్లతో సంతకాలు ఫోర్జరీ చేసి లేఖలు ఇచ్చేవాడనే విమర్శలు ఉన్నాయి. ఉద్యోగాలు, బదిలీలకు సంబంధించి సైతం లేఖలు ఇచ్చినట్లు సమాచారం. ఈ కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ప్రజాప్రతినిధుల సంతకాలను ఫోర్జరీ చేశాడు. ఉద్యోగాలు, బదిలీల కోసం నకిలీ లేఖలు ఇచ్చాడు. ఉద్యోగాలు కావాలన్నా, బదిలీలు కావాలన్నా ఆ లేఖలను ఉపయోగించేవాడు. ఈ విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఇతను ఎందుకు ఇలా చేశాడు? ఇంకా ఎవరెవరికి ఇలా లేఖలు ఇచ్చాడు? అనే విషయాలను పోలీసులు తెలుసుకుంటున్నారు. అయితే వెంకటేశ్వర్లు ఫోర్జరీ సంతకంతో తిరుమల శ్రీవారిని దర్శనం కోసం ప్రయత్నం చేశాడు.. ఆ వెంకన్నే అతడ్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టించాడు.

## రూ.10వేల నుంచి రూ.40వేలు ఉండే ఆ స్కాన్ ఉచితంగా..

గుంటూరు: ఆరోగ్యశ్రీ పథకం కింద పెట్ సీటీ స్కాన్ పరీక్షలను ఉచితంగా అందించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ సలహాదారు నోరి దత్తాత్రేయుడు తెలిపారు. గుంటూరు జీజీహెచ్‌లో 18 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక పెట్ సీటీ స్కాన్ పరికరం ఏర్పాటు కానుంది. ఇది అందుబాటులోకి వస్తే పేదలకు ఎంతో మేలు జరుగుతుందని, త్వరలోనే రోగులకు ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. బయట ఆస్పత్రుల్లో ఈ పరీక్షకు వేలల్లో ఖర్చవుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు నోరి దత్తాత్రేయుడు ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో పెట్ సీటీ స్కాన్ పరీక్షను ఉచితంగా అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. గుంటూరు సర్వజనాసుపత్రిలోని నాట్కో క్యాన్సర్ విభాగంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పెట్ సీటీ స్కాన్ పరికరాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో ఈ సదుపాయం అందుబాటులోకి వస్తే పేదలకు ఎంతో మేలు జరుగుతుంది. ఆసుపత్రిలో చేరిన రోగులకు పెట్ సీటీ స్కాన్ అవసరమని వైద్యులు చెబితే.. ఆ పరీక్షను ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా చేయడానికి ప్రయత్నిస్తానని దత్తాత్రేయుడు హామీ ఇచ్చారు. దీనికి ప్రభుత్వం నుంచి అనుమతులు త్వరగా వచ్చేలా చూస్తానన్నారు. ఈ పరీక్ష ఖరీదైనదని.. దీనిని ఉచితంగా అందించడానికి ప్రయత్నిస్తానన్నారు.



గుంటూరు జీజీహెచ్‌లో క్యాన్సర్ కణాలను గుర్తించే పెట్ సీటీ స్కాన్ పరికరం అందుబాటులోకి రానుంది. ఈ పరికరం ద్వారా శరీరంలో ఎక్కడ క్యాన్సర్ కణం ఉన్నా గుర్తించవచ్చు. దీని కోసం ప్రభుత్వం రూ.18 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పరికరం అందుబాటులోకి వస్తోంది. ఈ పరికరం బిగించే పనులు చివరి దశలో ఉన్నాయి. ఈ స్కాన్‌ను వీలైనంత త్వరగా రోగులకు అందుబాటులోకి తెస్తామని చెబుతున్నారు అధికారులు. వాస్తవానికి ఈ పెట్ సిటీ స్కాన్ బయట ఆస్పత్రుల్లో చేయించాలంటే రూ.10వేల నుంచి రూ.40 వేల వరకు ఖర్చు అవుతుంది అని చెబుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం ఉచితంగా అందుబాటులోకి తీసుకొస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

క్యాన్సర్ చికిత్సలో రేడియేషన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పెట్ సీటీ స్కాన్ ద్వారా క్యాన్సర్ కణం ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చు. సీటీ స్కాన్‌లో ఎముకలు కనిపిస్తాయి.. ఎమ్మారైలో కణజాలం కనిపిస్తుంది. ఈ మూడింటినీ కలిపితే క్యాన్సర్ కణం ఎక్కడ ఉందో త్రీడీ చిత్రంలో చూడవచ్చు. వైద్యులు ఏ ప్రాంతానికి ఎంత రేడియేషన్ ఇవ్వాలో నిర్ణయిస్తారు. జీజీహెచ్‌లో సీటీ స్కాన్, ఎమ్మారై పరికరాలు ఉన్నాయి. పెట్ సీటీ స్కాన్ వినియోగానికి ఏఈఆర్‌బీ నిబంధనల ప్రకారం లైసెన్సు పొందాలి. దీని కోసం న్యూక్లియర్ మెడిసిన్ ఫిజీషియన్, టెక్నాలజిస్టులు అవసరం.

## క్యూ కడుతున్న కంపెనీలు.. భూముల ధరలకు రెక్కలు.!

ఏపీ: ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం టీడీపీ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. సాగరతీరం విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తామని చెప్తున్న ఏపీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుస్తు వస్తున్న సంస్థలకు భూకేటాయింపులు, ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రానికి వస్తున్న ఐటీ సంస్థలలో మెజారిటీ కంపెనీలు.. విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఇప్పటికే టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు సాగించేందుకు ఒప్పందాలు చేసుకోగా.. మరికొన్ని సంస్థలు కూడా అదే బాటలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో పలు కంపెనీలకు ప్రభుత్వం భూములు కేటాయిస్తోంది.

విశాఖపట్నంలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఐటీహిల్స్-3లో 22 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. విశాఖపట్నంలో టీసీఎస్ రూ.1370 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా సుమారుగా 12 వేల మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇక కాగ్నిజెంట్ సంస్థ రూ.1583 కోట్లు పెట్టుబడి పెట్టనుండగా.. 8 వేల మందికి ఉద్యోగం, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. కాగ్నిజెంట్ సంస్థకు మధురవాడలో 22.19 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది.

మరోవైపు విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్, క్లౌడ్ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో తర్లువాడలో గూగుల్ సంస్థకు 80 ఎకరాల భూమిని కేటాయించనున్నారు. ఇవే కాకుండా విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉర్సా, సిఫీ, ఫీనమ్ పీపుల్ వంటి సంస్థలు కూడా ముందుకు వచ్చాయి. మరోవైపు ఇప్పటికే 150 వరకూ సంస్థలు విశాఖ కేంద్రంగా పనిచేస్తున్నాయి. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, మిరాకల్, డబ్ల్యూఎస్ఎస్ వంటి సంస్థలు ఇందులో ఉన్నాయి. సుమారుగా 30 వేల మంది వరకూ పనిచేస్తున్నారు. ఇప్పుడు కొత్త కంపెనీలు కూడా విశాఖ వైపు చూస్తున్న నేపథ్యంలో సాగర తీరం ఐటీ కేంద్రంగా మారనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



మరోవైపు విశాఖపట్నం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో నాలుగు టౌన్‌షిప్?లు ఏర్పాటు చేయాలని వీఎంఆర్డీఏ భావిస్తోంది. నాలుగు ప్రాంతాలలో థీమ్ బేస్డ్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అలాగే విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టు ప్రక్రియ కూడా వేగవంతమైంది. ఆ రకంగా విశాఖలో మెరుగైన మౌలిక వసతుల కల్పన ద్వారా మరిన్ని కంపెనీలను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో.. మధురవాడ సహా విశాఖలో పలుచోట్ల భూముల ధరలు పెరుగుతున్నట్లు రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి.

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు కొత్త రూల్.. ఇకపై అలా కుదరదు..

ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం టీచర్ల హాజరు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. కొందరు టీచర్లు స్కూల్ ఎగ్గొట్టి సొంత పనులకు వెళ్తున్నారని ఫిర్యాదులు రావడంతో విద్యాశాఖ కొత్త విధానం తెచ్చింది. ఇకపై స్పెషల్ డ్యూటీకి వెళ్లాలంటే లీప్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలి. డీడీవో అనుమతితోనే హాజరు వేస్తారు. లేదంటే శెలవు పెడతారు. దీనివల్ల టీచర్లు పాఠశాలలకు డుమ్మా కొట్టకుండా ఉంటారని ప్రభుత్వం భావిస్తోంది. కొంతమంది ఉపాధ్యాయులు తరచూ పాఠశాలలకు డుమ్మా కొడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. హాజరు వేసుకుని సొంత పనులకు వెళ్తున్నారట.. జిల్లా కార్యాలయానికి లేదా మండల వనరుల కేంద్రానికి వెళ్తున్నట్లు చెబుతున్నారట. లీప్ యాప్‌లో స్పెషల్ డ్యూటీ కింద రిజిస్టర్ చేసుకుంటున్నారట. పాఠశాలకు వెళ్లకుండా వేరే చోట హాజరు వేసి, సొంత పనులు చూసుకుంటున్నారట. దీనికి అడ్డుకట్ట వేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఉపాధ్యాయుల హాజరు విధానంలో మార్పులు చేసింది.

ఉపాధ్యాయులు స్కూల్ పని మీద బయటకు వెళ్లాలంటే ఇకపై లీప్ (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) యాప్‌లో స్పెషల్ డ్యూటీకి దరఖాస్తు చేసుకోవాలి. కొత్త విధానం ద్వారా డీడీవో దరఖాస్తులను పరిశీలిస్తారు.. ఉపాధ్యాయులు ఎక్కడికి వెళ్లారో, ఆ ప్రాంతం అక్షాంశాలు, రేఖాంశాలతో సహా తెలుసుకుంటారు. ఆన్‌లైన్‌లో ఇచ్చిన వివరాలు, ఉపాధ్యాయుడు వెళ్లిన ప్రదేశం సరిపోలితే ఓటీపీ ద్వారా స్పెషల్ డ్యూటీకి అనుమతిస్తారు.. అప్పుడే హాజరు వేస్తారు.. లేదంటే గైర్హాజరు వేస్తారు. దీనివల్ల పాఠశాలలకు డుమ్మా కొట్టే ఉపాధ్యాయులకు అడ్డుకట్ట పడుతుంది. ఒకవేళ ఉపాధ్యాయుడు ప్రత్యేక పని మీద వెళితే కనుక.. వెంటనే సంబంధిత అధికారిని కలిసినట్లు డీడీవో ఫోన్ ద్వారా తెలుసుకుంటారు. ఉపాధ్యాయుల పని తీరు మెరుగుకు మంచి మార్పు తీసుకొచ్చేందుకు విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. డీడీవోకు ముందస్తు సమాచారంతో ప్రత్యేక విధులకు అనుమతి లభిస్తుంది. ఈ కొత్త విధానం వల్ల పాఠశాలల్లో బోధన కార్యక్రమాలు మరింత మెరుగుపడతాయని భావిస్తున్నారు.

## తిరుమలలో తమిళనాడు భక్తులకు ఊహించని షాక్!

తిరుమల: కారు అద్దాలు పగలగొట్టి చోరీ జరగడం భక్తుల్లో కలకలం రేపింది. వేలూరుకు చెందిన నిత్యవేలు కుటుంబంతో కలిసి వచ్చి నారాయణగిరి వద్ద కారు పార్క్ చేశారు. దర్శనం తర్వాత తిరిగి వచ్చేసరికి కారులో బ్యాగులు చిందరవందరగా ఉన్నాయి, రెండు జతల కమ్మలు మాయమయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, గతంలో మహిళల మెడలో గొలుసులు దొంగిలించిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. భక్తులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

తిరుమలలో చోరీ జరగడం కలకలం రేపింది. కొండపై పార్కింగ్‌లో ఉంచిన ఓ కారు అద్దాలను గుర్తుతెలియని దుండగులు పగులగొట్టి దొంగతనం చేశారు. తమిళనాడులోని వేలూరుకు చెందిన నిత్యవేలు బుధవారం రోజు తన కుటుంబంతో కలిసి తిరుమలకు వచ్చారు. వారు కారును నారాయణగిరి విశ్రాంతి భవనం ముందు ఉన్న పార్కింగ్‌లో పార్క్ చేశారు. తర్వాత శ్రీవారి దర్శనానికి వెళ్లారు.. గురువారం ఉదయం వారు కారు దగ్గరకు తిరిగి వచ్చారు. పార్కింగ్‌లో ఉంచిన కారు వెనుక అద్దాలు పగులగొట్టి.. సీట్లలో పెట్టిన బ్యాగులు కూడా చెల్లాచెదురుగా పడి ఉండటాన్ని చూసి షాక్ అయ్యారు. కారు లోపల ఓ బ్యాగులో దాచిన రెండు జతల కమ్మలు కనిపించకుండా పోయాయి. వెంటనే వారు తిరుమల టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.. సీసీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.. ఈ చోరీ ఘటన తిరుమలలో కలకలం రేపింది. నిత్యం భక్తులతో కనిపించే తిరుమలలో ఇలా చోరీ జరగడం కలకలం రేపింది.



రెండు వారాల క్రితం తిరుమలలో మహిళా భక్తుల్ని లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తున్న ఒక ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.. ఈ గ్యాంగ్ వెండివాకిలి, పీఏసీ-3 వద్ద మహిళల మెడలోంచి బంగారు గొలుసులు దొంగిలించారు. పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దొంగలను గుర్తించారు. రెండు కేసుల్లో ఆరుగురిని పట్టుకున్నారు. వీరంతా మహారాష్ట్రకు చెందినవారు. వారి దగ్గర నుంచి 87 గ్రాముల బంగారం, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు తిరుమల పోలీసులు. అయితే తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. వసతి గదులు, పార్కింగ్‌లో కార్లు పార్క్ చేసినవారు విలువైన వస్తువుల్ని జాగ్రత్త చేసుకోవాలి అంటున్నారు. ఒకవేళ ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.



## సెలవులని శ్రీశైలం వెళ్తున్నారా.. ఈ విషయం తెలుసా..

శ్రీశైలం: ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరిగింది. వరుస సెలవులు రావటంతో మల్లన్న దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా భక్తుల రద్దీ నేపథ్యంలో శ్రీశైలంలో స్పర్శ దర్శనాలను అధికారులు రద్దు చేశారు. ఆగస్ట్ 15, కృష్ణాష్టమి, ఆదివారం రావటంతో ఈ మూడు రోజులు భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉంది.

వరుస సెలవుల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలోని ఆలయాలలో రద్దీ పెరిగింది. ముఖ్యంగా శ్రావణ మాసం కావటంతో శివాలయాలకు భక్తులు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలోనే నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి భక్తుల తాకిడి పెరిగింది. ఆగస్ట్ 15, కృష్ణాష్టమి, ఆదివారం ఇలా మూడు రోజులు సెలవులు కలిసి రావటంతో శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. శ్రీశైలంలో భక్తుల రద్దీ నేపథ్యంలో అధికారులు కీలక ప్రకటన చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని శ్రీశైలంలో స్పర్శ దర్శనాలను ఆలయ అధికారులు రద్దు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తూ ఉండటంతో.. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో దర్శనానికి అధిక సమయం పడుతున్నట్లు శ్రీశైలం ఆలయ అధికారులు వెల్లడించారు.

మరోవైపు శ్రీశైలం సమీపంలో గురువారం దారుణ ఘటన చోటుచేసుకుంది. శ్రీశైలానికి సుమారుగా 12 కిలోమీటర్ల దూరంలోని చిన్నారుట్ల చెంచుగూడెంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ చిన్నారిపై చిరుత పులి దాడి చేసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా దోర్నాల మండలానికి చెందిన చిన్నారుట్ల చెంచు గూడెంలో కుడుముల అంజయ్య , లింగేశ్వరి అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు మూడేళ్ల చిన్నారి ఉంది. అయితే బుధవారం రాత్రి అంజయ్య కుటుంబం నిద్రపోతున్న సమయంలో .. సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి చిరుతపులి గూడెంలోకి ప్రవేశించింది. తల్లి పక్కన నిద్రపోతున్న చిన్నారిని ఈడ్చుకెళ్లింది. అయితే చిన్నారి కేకలు వేయటంతో నిద్రలేచిన అంజయ్య... గట్టిగా కేకలు వేస్తూ చిరుతను వెంబడించారు. దీంతో గ్రామ శివార్ల వరకూ చిన్నారిని లాక్కెళ్లిన చిరుత అక్కడ వదిలేసి అటవీ ప్రాంతంలోకి పారిపోయింది. గాయపడిన చిన్నారిని సున్నిపెంట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మరోవైపు ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చిన్నారుట్లగూడెంలో సుమారుగా 70 ఏళ్లుగా కొంతమంది నివశిస్తున్నారు. అయితే ఇన్నేళ్లు గడిచినా కూడా ఈ గ్రామానికి కరెంట్ సౌకర్యం లేదు. దీంతో అప్పుడప్పుడూ ఇలాంటి ఘటనలు జరుగుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో తమ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఐటీడీఏ అధికారులను వీరు పలుమార్లు అభ్యర్థించారు. అయినప్పటికీ అధికారులు స్పందించడం లేదని చిన్నారుట్లదగూడెం వాసులు వాపోతున్నారు.

చిన్నారిపై చిరుత దాడి ఘటన నేపథ్యంలో దోర్నాల శ్రీశైలం రోడ్డుపై వీరు నిరసనకు దిగారు. సుమారుగా గంటపాటు రహదారిపై ఆందోళన చేయటంతో బస్సులు, వాహనాలు నిలిచిపోయాయి. తమ గ్రామానికి కరెంట్ సౌకర్యం కల్పించాలని వీరు ఆందోళన నిర్వహించారు. చివరకు దోర్నాల పోలీసులు, అటవీశాఖ అధికారులు వచ్చి సర్దిచెప్పడంతో స్థానిక చెంచులు తమ ఆందోళన విరమించారు.

## 15 రోజుల తర్వాతే ఫ్రీ బస్ అమలు..



ఆంధ్రప్రదేశ్: ఏపీలో మహిళలకు నేటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిచేందుకు స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం ద్వారా గమహిళలు, ట్రాన్స్‌జెండర్లు రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ పథకం 5 రకాల బస్సుల్లో (పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్) అందుబాటులో ఉంటుంది. ఉచిత ప్రయాణం కోసం మహిళలు ఆధార్, ఓటరు లేదా రేషన్ కార్డును గుర్తింపు కార్డుగా చూపించవచ్చు. వారికి జీరో ఫేర్ టికెట్లు ఇస్తారు.

ఉచిత బస్సు పథకం నేటి నుంచి అమల్లోకి రానుండటంతో ఇప్పటికే పాస్‌లు తీసుకున్న వారి పరిస్థితి ఏంటనే చర్చ జరుగుతోంది. అయితే కొందరు విద్యార్థినులు స్టూడెంట్ పాస్‌లు, మహిళా ఉద్యోగులు, మరికొందరు నెలవారీ, సీజనల్ పాస్‌లు తీసుకున్నారు. అలాంటివారి పాస్‌ల గడువు పూర్తయ్యే వరకు (ఉన్నంతవరకు) వీరికి జీరోఫేర్ టికెట్ల జారీ చేయరు.. ఈ పాస్‌ల గడువు ముగిసిన తర్వాతే బస్సుల్లో జీరోఫేర్ టికెట్లు ఇస్తారు. అంటే పాస్ గడువు ముగిసే వరకు వారికి ఫ్రీ బస్ ఛాన్స్ లేదు.. ఆ తర్వాత పథకం అమలవుతుంది. అంటే ఈ నెలాఖరు వరకు (మరో 15 రోజులు) వారికి అవకాశం లేదు. సీజన్ పాస్ తీసుకున్నవారికి ఆ పాస్ పూర్తయ్యే వరకు ఛాన్స్ ఉండదు.



## ప్రారంభానికి సిద్ధమైన ఐటీ కంపెనీ

**ములుగు:** ములుగును ఐటీ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. రూ.6 కోట్లతో ఐదు అంతస్తుల అత్యాధునిక ఐటీ భవనాన్ని నిర్మించనున్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా టాస్క్ సెంటర్‌లో ఐటీ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే సిరి ఇన్ఫోటెక్ అనే కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని కార్యకలాపాలు ప్రారంభించారు. దీని ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఐటీ విప్లవం సృష్టించి వేల సంఖ్యలో ఉద్యోగాలను కల్పించాలని ప్రభుత్వం కృషి చేస్తోంది.

తెలంగాణలోని వెనుకబడిన మన్యం జిల్లా ములుగును భవిష్యత్తులో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. స్థానిక యువతకు ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. జిల్లాలో పెద్ద ఐటీ కంపెనీలను ఆకర్షించేలా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ములుగు పట్టణ శివారులో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో రూ.6 కోట్లతో అత్యాధునిక ఐటీ భవనం నిర్మించనున్నారు. ఈ ఐదు అంతస్తుల భవనం కోసం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు ప్రతిపాదనలు పంపించారు. ఒక్కో అంతస్తులో ఒక్కో ఐటీ కంపెనీని ఏర్పాటు చేసి, వేల సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

నిర్మాణ బాధ్యతలను పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖకు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో ఉన్న తరహాలోనే ఈ భవనంలో అన్ని రకాల వసతులు కల్పించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల మంజూరు కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు, ములుగులో ఇప్పటికే ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్‌లో యువతకు ఐటీ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఐటీ కంపెనీల ప్రాజెక్టులకు అనుగుణంగా ఉండే కోర్సులపై దృష్టి సారించి యువతను సిద్ధం చేస్తున్నారు. శిక్షణ పూర్తి అయిన వెంటనే ఇక్కడే ఉద్యోగాలు పొందేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఐటీ కంపెనీలను ఆకర్షించే దిశగా తొలి అడుగు పడింది. ములుగులోని టాస్క్ సెంటర్ ఆవరణలో సిరి ఇన్ఫోటెక్ అనే కంపెనీతో ఒప్పందం చేసుకుని నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవనంలో ఉద్యోగులు, మేనేజర్ల గదులు, వెయిటింగ్ హాల్ వంటి సౌకర్యాలు కార్పొరేట్ స్థాయిలో కల్పించారు. త్వరలోనే మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈ కేంద్రాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఈ కంపెనీ సేవలు మరింత విస్తరించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏజెన్సీ ప్రాంతమైన ములుగులో ఐటీ విప్లవం సృష్టించి చరిత్ర సృష్టించాలని ములుగు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది.

## చర్లపల్లి నుంచి వెళ్లే ట్రైన్ కొత్త తేదీలు..

**సికింద్రాబాద్:** రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనుల కారణంగా పలు రైళ్లను చర్లపల్లి, నాంపల్లి, కాచిగూడ నుంచి నడుపుతున్నారు. అయితే వీటిలో పలు వీక్లీ ఎక్స్ ప్రెస్ రైళ్లను కూడా దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వీటిని నడుపుతున్నారు. దీనిలో భాగంగా చర్లపల్లి నుంచి నడిచే పలు వీక్లీ స్పెషల్ ట్రైన్స్ పొడిగించినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. దీనిలో ముఖ్యంగా చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వరకు వెళ్లే రైలు కూడా ఉంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల వల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా.. కొన్ని రైళ్లను తాత్కాలికంగా ఇతర స్టేషన్ల నుంచి నడుపుతున్నారు. ఈ క్రమంలో.. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. చర్లపల్లి, నాందేడ్ మధ్య నడిచే కొన్ని వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పొడిగింపుతో పండుగల సమయంలో ప్రయాణికుల రద్దీని ఎదుర్కోవచ్చని రైల్వే శాఖ భావిస్తోంది.

**రైళ్ల పొడిగింపు వివరాలు..**

చర్లపల్లి-కాకినాడ టౌన్ (07031) ప్రత్యేక రైలు సెప్టెంబర్ 2వ తేదీ వరకు ప్రతి శుక్రవారం నడుస్తుంది. అంటే ఆగస్టు 15, ఆగస్టు 22 శుక్రవారాల్లో ఈ ట్రైన్ నడుస్తుంది. కాకినాడ టౌన్-చర్లపల్లి (07032) ప్రత్యేక రైలు సెప్టెంబర్ 31వ తేదీ వరకు ప్రతి ఆదివారం నడుస్తుంది. అంటే ఆగస్టు 17, 24, 31 తేదీల్లో ఈ ట్రైన్ సర్వీస్ నడుస్తుంది. నాందేడ్-తిరుపతి (07015) ప్రత్యేక రైలు 2026 మార్చి 28 వరకు ప్రతి శనివారం నడుస్తుంది. తిరుపతి-నాందేడ్ (07016) ప్రత్యేక రైలు 2026 మార్చి 29 వరకు ప్రతి ఆదివారం నడుస్తుంది.

**ప్రయాణికులకు ఎదురవుతున్న ఇబ్బందులు, పరిష్కారాలు..**

అమృత్ భారత్ పథకం కింద సికింద్రాబాద్ స్టేషన్‌లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయిన తర్వాత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి వస్తుంది. అయితే ఈ పనుల కారణంగా, కొన్ని రైళ్లను నాంపల్లి, కాచిగూడ, చర్లపల్లి వంటి స్టేషన్ల నుంచి నడుపుతున్నారు. ఈ తాత్కాలిక మార్పు వల్ల ప్రయాణికులు ముఖ్యంగా చర్లపల్లికి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చర్లపల్లి స్టేషన్‌కు సరైన పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యాలు లేకపోవడం, ఆటోలు, క్యాబ్‌లకు ఎక్కువ డబ్బులు చెల్లించాల్సి రావడం వంటి సమస్యలు ప్రయాణికులను వేధిస్తున్నాయి. రైలు టికెట్ ధర కంటే స్టేషన్‌కు చేరుకోవడానికి ఎక్కువ ఖర్చు అవుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలను తగ్గించడానికి.. అధికారులు చర్లపల్లి స్టేషన్‌కు బస్సు సౌకర్యాలను పెంచాలని.. ఆటోలకు, క్యాబ్‌లకు ఒక నిర్దిష్టమైన ఛార్జీలను నిర్ణయించాలని ప్రజలు కోరుతున్నారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో పనులు త్వరలో పూర్తవుతాయని, ఆ తర్వాత కొన్ని రైళ్లు యథావిధిగా నడుస్తాయని అధికారులు హామీ ఇస్తున్నారు. ఈ లోపు ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రేషన్‌కార్డుదారులకు గుడ్‌న్యూస్..

**వచ్చే నెల సరుకులతో పాటు అది కూడా ఇస్తారు**



**తెలంగాణ:** ప్రభుత్వం వచ్చే నెలలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యంతో పాటు పర్యావర ణహిత బ్యాగులను పంపిణీ చేయనుంది. ఈ బ్యాగులు ఇప్పటికే జిల్లాల్లోని గోదాములకు చేరుకు న్నాయి. వీటిపై 'అందరికీ సన్న బియ్యం ప్రజా ప్రభు త్వంతోనే సాధ్యం' అనే నినాదం, ఆరు గ్యారెంటీ పథకాల వివరాలు ముద్రించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంతో పాటు, ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడం ఈ కార్యక్రమం లక్ష్యం.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు శుభవార్త తెలిపింది. వచ్చే నెలలో రేషన్ పంపిణీలో భాగంగా సన్నబియ్యంతో పాటు, పర్యావరణహిత బ్యాగులను కూడా పంపిణీ చేయనుంది. ఈ ప్రత్యేక బ్యాగులు ఇప్పటికే జిల్లాల్లోని ఎంఎల్ఎస్ (మెయిన్ లీగల్ సప్లై) గోదాములకు చేరుకున్నాయి. గోదాముల నుంచి రేషన్ డీలర్ల కార్డుల సంఖ్య ఆధారంగా ఈ బ్యాగులను సరఫరా చేస్తారు. ఈ పర్యావరణహిత బ్యాగులపై ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రస్తావించడంతో పాటు.. 'అందరికీ సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం' అనే నినాదాన్ని ముద్రించారు.

ఈ చొరవతో ప్రభుత్వం తన కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత ప్రభుత్వ హయాంలో సన్న బియ్యం పంపిణీలో ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో.. ప్రస్తుత ప్రభుత్వం ఈ విషయంలో ప్రాధాన్యత ఇస్తుందని ఈ నినాదం ద్వారా తెలియజేస్తోంది. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ప్లాస్టిక్ కవర్లకు బదులుగా ఈ బ్యాగులను పంపిణీ చేయడం ఒక మంచి అడుగుగా భావించవచ్చు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని లక్షలాది రేషన్ కార్డుదారులకు లబ్ధి చేకూర్చనుంది.

ఇక తెలంగాణ ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీని చేపట్టింది. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో ఈ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనితో పాటు, కొత్తగా కార్డులు పొందిన వారికి సెప్టెంబర్ నెల నుంచి రేషన్ సరుకులు అందించనున్నారు. జూలై 25 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. మొదటి దశలో.. 5.61 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశారు. కొత్తగా కార్డులు పొందిన వారికి సెప్టెంబర్ నెల నుంచి రేషన్ బియ్యం మరియు ఇతర సరుకులు పంపిణీ చేయబడతాయి. జూన్ నెలలోనే మూడు నెలల కోటా బియ్యాన్ని పంపిణీ చేసినందున, జూలై, ఆగస్టు నెలలకు సరుకులు ఇవ్వలేదు.

కొత్తగా మంజూరైన కార్డుల డిజైన్లు ఇంకా ఖరారు కానందున, ప్రస్తుతం సీఎం, మంత్రి ఉత్తమ్ ఫోటోలతో కూడిన మంజూరు పత్రాలను అందిస్తున్నారు. ఈ పత్రాలను చూపించి లబ్ధిదారులు సెప్టెంబర్ నుంచి రేషన్ తీసుకోవచ్చు. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 3.10 కోట్ల మందికి సన్న బియ్యం సరఫరా అవుతోంది. కొత్తగా మంజూరైన కార్డులతో ఈ సంఖ్య మరింత పెరగనుంది. దీనితో పాటు, కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి గడువు లేదని, అర్హత ఉన్నవారు ఎప్పుడైనా మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఈ కొత్త రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులు ఆరు గ్యారెంటీ పథకాలైన ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి వంటి వాటికి అర్హులు అవుతారు.

## టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం..

## కొత్తగా 10 బస్ డిపోలు..



**హైదరాబాద్:** 2 వేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెట్టేందుకు టీజీఎస్ఆర్టీసీ సన్నాహాలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం పీఎం ఈ-బస్ సేవా పథకం కింద మంజూరు చేయడంతో, మౌలిక సదుపాయాల కోసం రూ. 392 కోట్లు కేటాయించాలని కోరింది. డీజిల్ బస్సుల స్థానంలో వీటిని ప్రవేశపెట్టనున్నారు, 2026 మార్చి నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

అధికారులు హైదరాబాద్‌లో 2 వేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం పీఎం ఈ-బస్ సేవా పథకం కింద ఈ బస్సులను మంజూరు చేయడంతో.. వాటి కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఆర్టీసీ దృష్టి సారించింది. ఈ క్రమంలో, హైటెన్షన్ పవర్ కనెక్షన్ల కోసం రూ. 292 కోట్లు, పది కొత్త బస్ డిపోల నిర్మాణానికి రూ. 100 కోట్లు కలిపి మొత్తం రూ. 392 కోట్లు కేటాయించాలని ఆర్టీసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ కొత్త బస్ డిపోల కోసం ఒక్కోదానికి 10 ఎకరాల చొప్పున మొత్తం 100 ఎకరాల భూమి కావాలని ఆర్టీసీ కోరింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అనువైన స్థలాలను గుర్తించేందుకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని 19 పాత డిపోలు, కొత్తగా ప్రతిపాదించిన 10 డిపోల్లో ఈ బస్సుల కోసం హెచ్‌టీ పవర్ కనెక్షన్లను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా బస్సుల ఛార్జింగ్ కోసం కేవలం డిపోలకే పరిమితం కాకుండా హైదరాబాద్‌లో వ్యూహాత్మక ప్రాంతాల్లో 10 కొత్త ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఒక్కో ఛార్జింగ్ పాయింట్ కోసం 2 వేల చదరపు మీటర్ల స్థలం అవసరం ఉంటుంది.

డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు

కాలుష్య నియంత్రణలో భాగంగా.. ఓఆర్ఆర్ పరిధిలో మొత్తం డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో దాదాపు 2,800 డీజిల్ బస్సులు ఉన్నాయి. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 2,800 ఎలక్ట్రిక్ బస్సులను కోరగా.. కేంద్రం 2 వేల బస్సులను మంజూరు చేసింది. మిగిలిన 800 బస్సులను ఎలా సమకూర్చుకోవాలనే దానిపై ఆర్టీసీ అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. ఆగస్టు 12న తెరవాల్సిన ఆర్థిక బిడ్‌లను సెప్టెంబర్‌కు వాయిదా వేశారు. బిడ్‌లు తెరిచిన తర్వాత ఎంపికైన సంస్థ బస్సుల తయారీని ప్రారంభిస్తుంది. 2026 మార్చి లేదా ఏప్రిల్ నాటికి ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఆర్టీసీ ఉన్నతాధికారులు తెలిపారు.

## లారీని ఢీకొన్న వోల్వో బస్సు..



**మహబూబ్‌నగర్:** జిల్లాలో తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు, పలువురికి గాయాలయ్యాయి. కడప నుంచి హైదరా బాద్ వెళ్తున్న వోల్వో బస్సు లారీని ఢీకొనడంతో ఈ విషాదం జరిగింది. నంద్యాల-తిరుపతి జాతీయ రహదారిపై జరిగిన మరో ప్రమాదంలో రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొని ముగ్గురు మరణించగా.. 18 మందికి గాయాలయ్యాయి.

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మాచారం బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించారు. ఇవాళ తెల్లవారుజామున 5:30 గంటల సమయంలో కడప నుంచి హైదరాబాద్‌కు 35 మంది ప్రయాణికులతో వెళ్తున్న ట్రావెల్స్ వోల్వో బస్సు.. ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో బస్సు డ్రైవర్‌తో పాటు ఇద్దరు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులను హైదరాబాద్, కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన లక్ష్మీదేవి (65), ఆమె కోడలు రాధిక (45)గా గుర్తించారు. వీరు తమ కుటుంబ సభ్యులతో కలిసి కడపలో ఒక శు భకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇతర ప్రయాణికులను స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో సుమారు 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అడిషనల్ ఎస్పీ రత్నం ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద తీరును పరిశీలించారు. బస్సు, లారీ రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో జాతీయ రహదారి 44పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. స్థానిక పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**మరో ప్రమాదంలో ముగ్గురు మృతి..**

ఇవాళ తెల్లవారుజామున నంద్యాల-తిరుపతి జాతీయ రహదారిపై రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొన్న ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందగా.. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర ఘటన ఉదయం మూడు గంటల సమయంలో ఆళ్లగడ్డ సమీపంలోని ఆల్ఫా ఇంజినీరింగ్ కళాశాల వద్ద చోటుచేసుకుంది. తిరుపతి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సును.. వెనుక నుంచి వేగంగా వస్తున్న జగన్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ఢీకొన్న ఘటనలో శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సులో ఉన్న ఇద్దరు ప్రయాణికులు, జగన్ ట్రావెల్స్ బస్సులో ఉన్న ఒక ప్రయాణికుడు అక్కడికక్కడే మరణించారు. మృతుల శరీరాలు బస్సులో ఇరుక్కుపోవడంతో వాటిని బయటకు తీయడానికి పొక్లెయిన్ సహాయం తీసుకోవాల్సి వచ్చింది. మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రమాదంపై సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది, పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన ప్రయాణికులను వెంటనే నంద్యాలలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్..

**హైదరాబాద్:** లోకల్ ట్రైన్ ప్రయాణికుల కోసం దక్షిణ మధ్య రైల్వే శుభవార్తను అందించింది. స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 15న మూడు ప్రత్యేక ఎంఎంటీఎస్ రైళ్లను నడుపుతున్నారు. ప్రత్యేక రైళ్లు ఉందానగర్-హైదరాబాద్, హైదరాబాద్-లింగంపల్లి, లింగంపల్లి-ఉందానగర్ మార్గాల్లో అందుబాటులో ఉంటాయి.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మూడు ప్రత్యేక ఎంఎంటీఎస్ రైళ్లను నడుపనున్నట్లు ప్రకటించింది. ప్రధానంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వెళ్లేవారికి, ఇతర ప్రయాణికులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడతాయి.

**ప్రత్యేక రైళ్ల వివరాలు:**

**ఉందానగర్ - హైదరాబాద్ (నాంపల్లి):** ఉదయం 5:20 గంటలకు ఉందానగర్ నుండి బయలుదేరి, 7:10 గంటలకు హైదరాబాద్ (నాంపల్లి) చేరుకుంటుంది.

**హైదరాబాద్ (లక్డీకపూల్) - లింగంపల్లి:** ఉదయం 7:23 గంటలకు లక్డీకపూల్ నుంచి బయలుదేరి, 8:15 గంటలకు లింగంపల్లి చేరుకుంటుంది.

**లింగంపల్లి - ఉందానగర్:** ఉదయం 9:10 గంటలకు లింగంపల్లి నుంచి బయలుదేరి, 11:25 గంటలకు ఉందానగర్ చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైళ్ల సేవలు ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

**రైళ్ల రాకపోకలకు అంతరాయం**

పాపట్‌పల్లి - డోర్నకల్ బైపాస్ మధ్య మూడవ రైల్వే లైన్ నిర్మాణ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రకటిం చారు. ఈ పనుల వల్ల ప్రయాణికులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించడానికి రైల్వే అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆగస్టు 14 నుంచి 18 వరకు ఐదు రోజుల పాటు ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు, మరికొన్నింటిని దారి మళ్లించారు. మూడో లైన్ పనుల కార ణంగా రద్దయిన మొత్తం 10 రైళ్ల వివరాలను దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసింది.

**రద్దు చేసిన ట్రైన్ల వివరాలు..**

- కాజీపేట - డోర్నకల్ (67765 /67766)
- డోర్నకల్ - విజయవాడ (67767 /67768)
- గుంటూరు - సికింద్రాబాద్ (12705 /12706)
- విజయవాడ - సికింద్రాబాద్ (12713 /12714)
- విజయవాడ - భద్రాచలం రోడ్ ( 67215/67216)

సమాచారం కోసం రైల్వే హెల్ప్‌లైన్ నంబర్లను లేదా రైల్వే అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

## నేడు ఈ జిల్లాల్లో అతి భారీ వర్షాలు

**తెలంగాణ:** గత 10 రోజులుగా వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో మరోసారి హైదరాబాద్ వాతావరణ కేంద్రం రాష్ట్రానికి రెయిన్ అలర్ట్ జారీ చేశారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నేటి నుంచి మూడ్రోజుల పాటు రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ అల్పపీడనం పశ్చిమ మధ్య బంగాళాఖాతం లోకి వెళ్లి మరింత బలపడి తీవ్ర అల్పపీడన ంగా మారే అవకాశం ఉంది. ఈ వాతావరణ పరిస్థితుల వల్ల వచ్చే మూడు రోజులు తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. నేడు జగిత్యాల, జయ శంకర్ భూపాలపల్లి, కరీంనగర్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి, వరంగల్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్ భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. హిమాయత్ సాగర్ జలశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో అధికారులు 10 గేట్లను ఎత్తివేసి మూసీ నదిలోకి నీటిని విడుదల చేశారు. దీంతో మూసీ నది ఉగ్రరూపం దాల్చి పరివా హక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. హిమాయత్ సాగర్ నుంచి నీటిని విడుదల చేయడంతో కుల్సుంపురా ప్రాంతంలోని మూసీ నది రోడ్డు పూర్తిగా మునిగిపోయింది. పురాణ పుల్ స్మశాన వాటికలోకి కూడా వరద నీరు చేరడంతో అంత్యక్రియలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. అంతేకాకుండా, మూసీ పరివా హక ప్రాంతాలైన జియాగూడ, పురానా పూల్ రోడ్డు, చాదర్ ఘాట్, శంకర్ నగర్ బస్తీలలో ఇళ్లలోకి నీరు చేరింది. మూసీ నది ఉధృతిని దృష్టిలో ఉంచుకొని రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేసి, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## ఈ ప్రాంతాల్లో భూముల ధరలు పెంపు..

**తెలంగాణ:** భూముల మార్కెట్ విలువ పెంపుపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న స్థిరాస్తుల మార్కెట్ విలువను సవరించాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష నిర్వహించిన వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హన్మంతు జిల్లా రిజిస్ట్రార్లు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ మార్కెట్ విలువ సవరణ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎం సీ), సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఇరవై మున్సిపా లిటీలు, ఏడు నగర పాలక సంస్థల పరిధిలో జరగనుంది. జిల్లా రిజిస్ట్రార్ల నివేదిక అందిన వెంటనే కొత్త మార్కెట్ విలువలను అమల్లోకి తీసుకురానున్నారు. నివాస ప్రాంతాల మార్కెట్ విలువ ఒకే తరహాలో నిర్ణయించబడుతుంది. స్థానిక సంస్థల పరిధిలోకి కొత్తగా వచ్చిన గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి సవరణపై నిర్ణయం తీసుకుంటారు. కొన్నిచోట్ల బహిరంగ మార్కెట్ విలువ కన్నా ప్రభుత్వ మార్కెట్ విలువ ఎక్కువగా ఉందని ఫిర్యాదులు రావడంతో, అటువంటి ప్రాంతాల్లో వాస్తవ విలువను నమోదు చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశించారు. ఓఆర్ఆర్ లోపల, వెలుపల ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు 60 శాతం రాబడి వస్తోంది. ఈ మార్కెట్ విలువ సవరణ ద్వారా ప్రభుత్వానికి అదనంగా దాదాపు రూ.2 వేల కోట్ల వరకు ఆదాయం పెరిగే అవకాశం ఉందని అంచ నా. మేడ్చల్, నాగారం, పోచారం, తూము కుంట, ఆదిభట్ల, జల్‌పల్లి, దమ్మాయిగూడ, దుండిగల్, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, కొంపల్లి, మణికొండ, నార్సింగి, పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, అమీన పూర్, బొల్లారం, తెల్లాపూర్, తుక్కుగూడ, తుర్క యాంజల్ మున్సిపాలిటీల్లో మార్కెట్ విలువ పెంచ నున్నారు. నిజాంపేట, ఫీర్జాదిగూడ, బోడుప్పల్, జవహర్‌నగర్, బడంగ్‌పేట, మీర్‌పేట, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్లలోనూ పెంపు ఉంటుంది.

# పిల్లల్ని తీసుకెళ్లొద్దు..




సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన కూలీ ఆగస్ట్ 14న విడుదల కానుంది. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మించిన ఈ చిత్రంలో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఏ (%యా%) సర్టిఫికెట్ జారీ చేయడంతో చిన్న పిల్లలు చూడటానికి వీల్లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లోని ఐమ్యాక్స్ యాజమాన్యం నోటీసు జారీచేసింది.

సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబోలో తెరకెక్కిన ' కూలీ ' సినిమా గురువారం (ఆగస్టు 14) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా దేశ విదేశాల్లో సందడి వాతావరణం నెలకొంది. అదేరోజు హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ నటించిన 'వార్ 2' రిలీజ్ అవుతున్నా ఆడియన్స్ మాత్రం 'కూలీ'కే జై కొడుతున్నారు. హైప్‌కి తగినట్లుగానే అడ్వాన్స్ బుకింగ్స్‌లో రజినీకాంత్ సినిమా దుమ్మురేపుతోంది. ప్రీ బుకింగ్స్ ద్వారానే సుమారు ర.100 కోట్ల వరకు గ్రాస్ కలెక్ట్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు 'కూలీ' చిత్రాన్ని చూసేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఫస్ట్ డే టిక్కెట్లు దొరకని వాళ్లు బ్లాక్‌లో సైతం ఎంతైనా ఫర్లేదని కొనేస్తున్నారు. ఇంత హైప్ క్రియేట్ అయినా ఓ విషయంలో మాత్రం 'కూలీ' మేకర్స్‌కి నిరాశగా ఉంది. 18 ఏళ్లలోపు పిల్లలు ఈ చిత్రాన్ని చూడటానికి వీల్లేకుండాపోయింది.

ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్ 'కూలీ' విడుదల సందర్భంగా ఓ నోటీస్ జారీచేసింది. 'కూలీ' 'ఎ' రేటెడ్ మూవీ. అందువల్ల ఈ చిత్రానికి చిన్న పిల్లలను తీసుకురాకుండా ఉండాలని కోరుకుంటున్నాం. ఒకవేళ తీసుకొస్తే వారి వయసును నిర్ధారించే సర్టిఫికెట్‌ని తప్పనిసరిగా చూపించాలి' అని ఐమ్యాక్స్ యాజమాన్యం ప్రకటన జారీచేసింది. ఈ మేరకు ట్వీట్ కూడా చేసింది. రజినీకాంత్ సినిమా అంటే పిల్లలకు కూడా చాలా ఇష్టంగా చూస్తుంటారు. అయితే 'కూలీ'కి ఎ సర్టిఫికెట్ రావడంతో 18 ఏళ్లలోపు వారు చూడటానికి వీల్లేకుండా పోయింది.

# 'ది రాజా సాబ్'పై హైకోర్టులో పిటిషన్..



తాజాగా 'ది రాజా సాబ్' ఊహించని సమస్య ఎదురైంది. ఈ సినిమా నిర్మాతలపై ఢిల్లీకి చెందిన ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఈ సినిమా వాయిదా పడుతూ వస్తుండటం వల్ల తమకు భారీ నష్టం వాటిల్లిందని.. అందుకు నిర్మాతల నుంచి రూ.218 కోట్లు ఇప్పించాల్సిందిగా న్యాయస్థానాన్ని పిటిషన్లు కోరారు. ఈ సంస్థ పిటిషన్లో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ 'ది రాజా సాబ్' కోసం రూ.218 కోట్లు పెట్టుబడి పెట్టింది. ఇందుకుగాను ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ రైట్స్ హక్కులు ఇచ్చే విధంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో అగ్రిమెంట్ చేసుకుంది. పైగా సినిమాని ఎలాంటి పోటీలేని టైమ్ విడుదల చేయాలని ముందుగానే అనుకున్నారు. అయితే అనుకున్న సమయానికి షూటింగ్ పూర్తికాకపోవడం వల్ల ఈ మూవీ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రిలీజ్ కావాల్సిన ఈ సినిమాకి సంబంధించి షూటింగ్ కూడా ఇంకా కంప్లీట్ కాలేదని తెలుస్తోంది. దీంతో తాము చేసుకున్న ఒప్పందాన్ని మేకర్స్ ఉల్లంఘించారంటూ ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. తాము బయట అప్పులు చేసిన 'ది రాజా సాబ్'కి పెట్టుబడి పెట్టామని, వాయిదాల కారణంగా వడ్డీలు కూడా కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని ఆ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ఒప్పందం మీరినందుకు 'ది రాజా సాబ్' నిర్మాతలు తమకు రూ.218 కోట్లు వడ్డీతో సహా చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు.

వాస్తవానికి అన్ని వాయిదాల తర్వాత చివరికి ఈ ఏడాది డిసెంబర్ 5న సినిమాని విడుదల చేయనున్నట్లు మేకర్స్ అఫిషియల్‌గా ప్రకటించారు. అయితే షూటింగ్ ఇంకా పూర్తికాకపోవడం, వీఎఫ్ఎక్స్ వర్క్ ఆలస్యం అయ్యే అవకాశాలు ఉండటంతో డిసెంబర్‌లో కూడా రిలీజ్ కష్టమని అంటున్నారు. దీంతో ఈ మూవీ సంక్రాంతికే వస్తుందని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. ఈలోగా చిత్ర నిర్మాతలపై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం షాక్‌కి గురిచేస్తోంది. దీనికి తోడు ఇండస్ట్రీలో కార్మికుల సమ్మె కొనసాగుతుండటంతో రాజా సాబ్ షూటింగ్‌కి బ్రేక్ పడింది. ఇన్ని అవాంతరాల మధ్య సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో తెలియక ప్రభాస్ ఫ్యాన్సఅయోమనాకిని గురవుతున్నారు.

# కాంబో అదిరిందిగా!





న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం విభిన్న కథలను ఎంచుకుంటూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్నాడు. ది ప్యారడైజ్తో పాటు మరో రెండు సినిమాలు లైన్లో ఉన్నాయి. అందులో ఒకటి శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రానున్న ప్రాజెక్ట్. కుబేర తరువాత నాని-శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో ఇది తొలి చిత్రం. ఈ సినిమాలో నాని సరసన సాయిపల్లవి నటించనున్నారని వార్తలు వస్తున్నాయి. ఇంతకు ముందు ఈ జంట మిడిల్ క్లాస్ అబ్బాయి, శ్యామ్ సింగరాయ్ చిత్రాల్లో కలిసి నటించి మంచి విజయాలు సాధించారు. ముచ్చటగా మూడోసారి నాని-సాయిపల్లవి జంట శేఖర్ కమ్ముల సినిమాలో కనిపించ నుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కెరీర్ తొలినాళ్ల నుంచి ప్రేమకథలు, ఫ్యామిలీ స్టోరీలు చేస్తూ పక్కింటి కుర్రాడి ఇమేజ్ తెచ్చుకుని నేచురల్ స్టార్‌గా మారిపోయాడు నాని . ఆయన సినిమాల్లో లవ్, సెంటిమెంట్, ఫ్యామిలీ డ్రామా ఎక్కువగా ఉంటాయి. అయితే 'హిట్ 3'తో తనలోని మరోకోణాన్ని చూపిస్తూ ప్రేక్షకుల్ని భయపెట్టేశాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెలతో 'ది ప్యారడైజ్' చేస్తోన్న నాని అది కాకుండా మరో రెండు సినిమాలని లైనల్లో పెట్టాడు. అందులో ఒకటి శేఖర్ కమ్ముల తో చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే 'కుబేర'తో మంచి హిట్ అందుకున్న శేఖర్ కమ్ముల నానితో ఎలాంటి సబ్జెక్ట్ తీస్తాడోనని అందరిలోనూ ఆసక్తి నెలకొంది. పైగా వీరిద్దరి కాంబినేషన్లో వస్తోన్న తొలి సినిమా కావడంతో అప్పుడే అంచనాలు మొదలైపోయాయి. శేఖర్ కమ్ములకి బాగా ఇష్టమైన హీరోయిన్ సాయిపల్లవి. వీరి కాంబినేషన్లో 'ఫిదా', 'లవ్‌స్టోరీ' చిత్రాలు వచ్చాయి. సాయిపల్లవి తొలి తెలుగు చిత్రమైన 'ఫిదా' ఆమెకు ఎంత మంచి పేరు తీసుకొచ్చిందో తెలిసిందే. తెలంగాణ యాసలో ఆమె పలికిన సంభాషణలు ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేశాయి. అటు నానితో, ఇటు శేఖర్ కమ్ములతో సాయి పల్లవి ముచ్చటగా మూడోసారి నటించనుందన్న వార్త ఇప్పుడు ఆసక్తి కలిగిస్తోంది. మరి దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. అక్కినేని నాగచైతన్యతో గతంలో 'లవ్‌స్టోరీ'లో నటించిన ఆమె 'తండేల్'లోనూ తన సరసన నటించిన మెప్పించింది. సాయిపల్లవి ప్రస్తుతం బాలీవుడ్ ' రామాయణ 'లో నటిస్తోంది. ఇందులో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, యష్ రావణాసురుడిగా నటిస్తున్నారు. నమిత్ మల్హోత్ర నిర్మాణంలో నితేష్ తివారి తెరకెక్కించిన చిత్రం 'రామాయణ : ది ఇంట్రడక్షన్'కి సంబంధించి క్యాస్టింగ్, క్రూ పరిచయం చేస్తూ వదిలిన గ్లింప్స్ అదిరిపోయే రెస్పాన్స్ సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి ఆస్కార్ విజేతలైన హన్స్ జిమ్మర్, రెహమాన్ కలిసి సంగీతాన్ని అందిస్తున్నారు.

# ఇష్టం లేకుండానే నటించా..



'అఆ' మూవీతో తెలుగు సినీ పరిశ్రమకి పరిచయమైంది మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ . ఆ తర్వాత శతమానం భవతి, ఉన్నది ఒకటే జిందగీ, కృష్ణార్జున యుద్ధం, హలో గురూ ప్రేమ కోసమే, రాక్షసుడు, రౌడీ బాయ్స్, కార్తికేయ 2, 18 పేజీలు, ఈగల్ తదితర చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇక సిద్ధ జొన్నలగడ్డతో చేసిన 'టిల్లు స్క్వేర్' సినిమాలో అయితే రెచ్చిపోయి మరీ నటించింది. అందాల ఆరబోతతో ప్రేక్షకులకు గట్టిషాకే ఇచ్చింది. కుందనపు బొమ్మలా ఉంటే అనుపమని అలా చూసి అందరూ అవాక్కయ్యారు. అసలు అలాంటి సినిమా ఎందుకు నటించిందని ఆమె ఫ్యాన్స్ నిలదీశారు. అయితే ఆ సినిమాలో నటించడటం తనకు కూడా కంఫర్ట్ అనిపించలేదని చెబుతోంది అనుపమ. ' పరదా ' సినిమా ప్రమోషన్లలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తోన్న ఆమె.. తాజాగా ' టిల్లు స్క్వేర్ ' మూవీ గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆ మూవీ నటిగా మంచి పేరు తీసుకొచ్చినా విమర్శలు కూడా రావడం బాధించిందని చెప్పుకొచ్చింది.

"టిల్లు స్క్వేర్'లో నేను లిల్లీ పాత్రని చేయడం నా అభిమానులకు నచ్చలేదు. వాళ్లకే కాదు నాక్కూడా అది నచ్చలేదు. అది తప్పు అని చెప్పను.. కానీ చేయకుండా ఉండాల్సింది అని అప్పుడప్పుడూ అనిపిస్తుంటుంది. ఆ పాత్ర ఒప్పుకోవడానికే చాలా టైమ్ పట్టింది. ఆ మూవీ చేయాలా.. వద్దా.. అని చాలా రోజులు ఆలోచించాను. ఛాలెంజింగ్‌గా తీసుకుని నటిద్దామని ఒప్పుకున్నా సెట్స్‌లో కాన్ఫిడెంట్‌గా ఉండలేకపోయేదాన్ని. సినిమాలోనూ, ప్రమోషన్స్‌లోనూ ఆ డ్రెస్‌లు కంఫర్ట్‌గా అనిపించలేదు. నిజం చెప్పాలంటే ఆ సినిమాలో నటిస్తున్నప్పుడు ప్రేక్షకులు నన్ను ఏమనుకుంటారోనని నాకు భయమేసింది. ఊహించినట్లే విమర్శలు వచ్చాయి' అని చెప్పుకొచ్చింది అనుపమ. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన 'డీజే టిల్లు' ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. అందులో రాధిక పాత్రలో నేహా శెట్టి అందాల ఆరబోత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దానికి సీక్వెల్‌గా వచ్చిన 'టిల్లు స్క్వేర్'లో లిల్లీ పాత్రలో అనుపమ పరమేశ్వరన్ అదరగొట్టింది. అప్పటివరకు పెద్దగా గ్లామర్ పాత్రలు చేయని ఆమె పొట్టి డ్రెస్సులు, కిస్సులు, రొమాన్స్ అంటూ రెచ్చిపోవడంతో అందరూ షాకయ్యారు. పద్ధతైన రోల్స్ చేసుకునేదానివి నీకేం పోయేం కాలం ఇలాంటి సినిమా చేశావని చాలామంది తిట్టిపోశారు. అయితే ఆ పాత్రకు ఎన్ని విమర్శలు వచ్చాయో అంతకంటే ఎక్కువగా ప్రశంసలూ దక్కాయి. ఆ చిత్రం ఘన విజయం సాధించడంతో ఆమెకు అవకాశాలు పెరిగాయి. ప్రస్తుతం 'పరదా' ప్రమోషన్లలో భాగంగా అనుపమ పరమేశ్వర్ బిజీగా మారిపోయింది. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 22న విడుదల కానుంది. ఈ చిత్రంలో తాను పోషించిన పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని... అందుకోసం ఎంతో కష్టపడ్డానని అనుపమ పరమేశ్వరన్ చెబుతోంది.

# ఏడుస్తూ వీడియో పెట్టిన సదా..



వీధి కుక్కల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న కుక్కకాటు ఉదంతాలపై మండిపడ్డ అత్యున్నత న్యాయస్థానం.. ఎన్‌సీఆర్ (దేశ రాజధాని ప్రాంతం)లోని వీధి కుక్కలన్నిటినీ షెల్టర్లకు తరలించాలని సోమవారం ఆదేశాలు జారీచేసింది. ఢిల్లీలో ఎక్కడా వీధి కుక్కలు కనబడటానికి వీల్లేదని, స్ట్రీట్ డాగ్స్ కి అనుకూలంగా సమర్పించే ఎలాంటి దరఖాస్తునూ అనుమతించేది లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు తీర్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతుండగా.. నటి సదా సోషల్ మీడియాలో వేదికగా ఈ విషయంపై స్పందించారు. వీధి కుక్కలను షెల్టర్లకు పంపించాలనే సుప్రీం కోర్టు తీర్పుపై సదా ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం ఎటు వెళ్తోంది? అంటూ తన అభిప్రాయాన్ని ఓ వీడియో ద్వారా పంచుకున్నారు. రాజధాని ప్రాంతంలో వీధి కుక్కలు కనబడటానికి వీల్లేదని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించడంపై ఆమె బోరున ఏడ్చేశారు. కుక్కలను షెల్టర్స్ కి తరలించమని సుప్రీం ఆదేశించినప్పటికీ.. నగరంలో 3 లక్షల స్ట్రీట్ డాగ్స్ ఉన్నాయని, వాటన్నిటికీ షెల్టర్ చూపించే కెపాసిటీ స్థానిక సంస్థలకు లేదని, చివరకు వాటిని చంపేసే పరిస్థితి వస్తుందని సదా వాపోయారు. సుప్రీం కోర్టు తీర్పుతో మరో ఏడెమినిమిది వారాలలో వీధి కుక్కల మాస్ కిల్లింగ్స్ చూడబోతున్నామని సదా కన్నీళ్లు పెట్టుకున్నారు.

రేబిస్ వ్యాధి రాకుండా స్ట్రీట్ డాగ్స్ కు వ్యాక్సిన్ ఇవ్వకపోవడం ప్రభుత్వ అసమర్థత అని, వాటి కోసం బడ్జెట్ కేటాయించి ఎన్నో ప్రోగ్రామ్స్ పెట్టినప్పటికీ స్థానిక సంస్థలు ఇంప్లిమెంట్ చేయలేదని సదా ఆరోపించారు. వీధి కుక్కలకు ఆహారం అందించడానికి, నివాసాలు ఏర్పాటు చేయడానికి యానిమల్ లవర్స్, కొని ఎన్జీవోలు తమవంతు సహాయం అందించడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారన్నారు. కుక్కలు, పిల్లలు అనారోగ్య బారిన పడితే ట్రీట్మెంట్ అందిస్తున్నారన్నారు. తాను ఎన్నో ఏళ్ల నుంచి మూగజీవాల కోసం సాయం చేస్తున్నానని, కానీ ఎన్జీవోలకు సర్కార్ నుంచి ఎటువంటి సపోర్ట్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఓ భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇంకా టైటిల్ ఫిక్స్ చేయని ఈ సినిమాని అభిమానులు SSMB 29 అనే వర్కింగ్ టైటిల్ తో పిలుచుకుంటు న్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటోంది. అప్డేట్స్ కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసిన అభిమానుల కోసం, ఇటీవల మహేష్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ 'గ్లోబ్ ట్రాటర్' అనే హ్యాష్ ట్యాగ్ తో ఓ స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు.

మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ లాంచ్ చేస్తారని భావించిన ఫ్యాన్స్ కాస్త డిజప్పాయింట్ అయినప్పటికీ, రాజమౌళి సినిమా నుంచి ఏదొక పోస్టర్ వచ్చినందుకు ఖుషీ అవుతున్నారు. మహేష్ ఫేస్ రివీల్ చేయకుండా మెడలో వేసుకున్న మాల మాత్రమే కనిపించేలా SSMB 29 పోస్టర్ డిజైన్ చేశారు. అందులో ఉన్న లాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శివ నామాలు, త్రిశూలం, ఢమరుకం, నంది ఉండేలా ఈ లాకెట్ ను రూపొందించారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో లాకెట్ కు డిమాండ్ పెరిగిపోయింది. మహేష్ మెడలో ఉన్న మాల, లాకెట్ ఎక్కడ దొరుకుతాయి? వాటి ప్రత్యేకత ఏంటి? వంటి విషయాలు తెలుసుకోడానికి నెటిజన్లు ఆసక్తి కనబరుస్తున్నారు.మహేష్ బాబు మెడలో ధరించిన మాల పేరు ' కరుంగలి మాల '. ఇది నల్లమల చెక్క (ఎబోనీ వుడ్)తో

# ఎక్కడ దొరుకుతుందంటే..

చేసిన ఒక ఆధ్యాత్మికమైన మాల. దీన్ని మెడలో ధరించే ఆభరణంగానే కాకుండా జపమాలగా కూడా ఉపయోగిస్తారు. ఎప్పటి నుంచో హిందూ సంప్రదాయాల్లో ఈ మాల ఉన్నప్పటికీ, ఇటీవల కాలంలో బాగా పాపులర్ అయింది. ధనుష్, శివ కార్తికేయన్ వంటి సినీ ప్రముఖులతో పాటు పలువురు రాజకీయ నాయకులు, క్రికెటర్ల మెడలో కనిపించడంతో సామాన్య ప్రజల్లోనూ కరుంగలి మాలపై ఆసక్తి పెరిగిపోయింది. ముఖ్యంగా యూత్ లో క్రేజీగా మారిపోయింది.

కరుంగలి మాలను కారుకలి అనే చెట్టు నుంచి తయారు చేస్తారని పండితులు చెబుతున్నారు. కారుకలి అనే చెట్టునే కరుంగలి అని కూడా పిలుస్తారు. ఈ చెట్టుకు విద్యుదయస్కాంత వికిరణాలు, కంపనాలను ఆకర్షించే శక్తి ఉంటుందని.. ఆ కారణంగానే నల్లమల చెట్లను ఆలయ గోపురాలు, ఆలయ విగ్రహాల తయారీలో ఉపయోగిస్తారని కూడా చెబుతుంటారు. ఆ చెట్టు కాండం నుంచే ఈ మాలను తయారు చేస్తారట. తమిళనాడు అటవీ ప్రాంతాల్లో కరుంగలి మాలలు విరివిరిగా లభిస్తాయి. సైజుని బట్టి మాల ధర వేర్వేరుగా ఉంటుంది. ఆన్ లైన్ లోనూ 'కరుంగలి మాల' పేరుతో అమ్మకాలు జరుగుతున్నాయి. కాకపోతే అవి ఒరిజినలా? కాదా? అనేది చెప్పలేమనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,